vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు   తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 01   సంచిక : 73   మంగళవారం , ఏప్రిల్ 14, 2026 ,   పేజీలు -08   వెల : 2 /-

## మహిళా రిజర్వేషన్లతో

# పునర్విభజన లింక్

● ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది ● పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ ● జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు ● ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు? ● పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి ● 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి ● జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి ● దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు ● 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు ● మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం




**హైదరాబాద్,ఏప్రిల్ 13 :** మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ మిగతా2లో...

## బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే

# పరిమితం

● ఖానాపూర్ సభలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



**నిర్మల్,ఏప్రిల్ 13 :** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని మిగతా2లో...

## రాష్ట్రపతిని కలిసిన

# లోకేశ్ బృందం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 13 :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఏపి ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. అమరావతి బిల్లు అమల్లోకి రావడంతో మిగతా2లో...


## పశ్చిమాసియాలో

# మళ్లీ యుద్ధమేఘాలు

● ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు ● ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన



**వాషింగ్టన్,ఏప్రిల్ 13 :** అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య మిగతా2లో...




# కూల్చివేతలు ఆపండి

## - హైడ్రాకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్ 13 :** అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాల కూల్చివేతలకు అమలు చేసే విధివిధానాలు ఏమిటో చెప్పే వరకు కూల్చివేత చర్యలు ఆపాలని హైడ్రాను హైకోర్టు ఆదేశించింది. సోమవారం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. మిగతా2లో...

# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

## - లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు



**హైదరాబాద్,ఏప్రిల్ 13 :** అంగన్వాడీలకు సంబంధించిన మొబైల్ ఫోన్ల కొనుగోళ్ల విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టను దెబ్బతీసేలా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి 48 గంటల్లో తనకు క్షమాపణ చెప్పాలనీ, లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీతక్క సోమవారం లీగల్ నోటీసులు పంపారు. మంత్రి తరపున అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ రిజిస్టర్ పోస్ట్ ద్వారా కేసీఆర్‌కు నోటీసు పంపారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీజీటీఎస్) నిర్వహించిందని నోటీసులో సీతక్క పేర్కొన్నారు. టెండర్ ఎవాల్యుషన్ మిగతా2లో...

## ఐటి ఉద్యోగుల భద్రతపై

# ప్రత్యేక దృష్టి

- ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు
- ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్



**హైదరాబాద్,ఏప్రిల్ 13 :** నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ మిగతా2లో...

## వికసిత భారత్ లక్ష్య సాధనలో

# మినరల్స్ కూడా కీలకమే...

● మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి

● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, 13 :** ప్రపంచ వ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్, మిగతా2లో...




# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- 3.80లక్షల మందికి పాస్‌బుక్‌ల జారీ: మంత్రి పొంగులేటి

## సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజాలు.. పర్వతపూర్ బ్లాక్‌లో టైటానియం, లేటరైట్ నిక్షేపాలు

వివరాలు లోపలి పేజీలో..

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హార్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురు చూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించక పోవడం వల్లనే లోక్ సభలో మహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయోచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు.దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి.

దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే...

(మొదటి పేజీ తరువాయి)

స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌లో రేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుమతుల పక్రియను సరళీకరించడం, 24 మినరల్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం, త్వరగా ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. స్క్రాప్ నుంచి మినరల్స్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విదేశాల్లో మైనింగ్ ప్రయత్నాలు చేపట్టామని తెలిపారు. రక్షణ రంగం, ఎలక్ట్రిక్ వెహికల్స్, గ్రీన్ ఎనర్జీకి క్రిటికల్ మినరల్స్ కీలకమని.. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

**హైదరాబాద్,ఏప్రిల్ 13 :** ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు

# ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు ముర్ముతో భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు. అమరావతి రాజధాని ప్రజల కల అన్నారు. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించారు.

# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. అయినప్పటికీ తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44.42 కోట్లేనని గుర్తుచేశారు. అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది పూర్తిగా ఆధారాలు లేని ఆరోపణ అని కొట్టిపారేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక్కో మొబైల్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని వివరించారు. ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ధరకు టీజీటీఎస్ ద్వారా వాటిని కొనుగోలు చేశామని వివరించారు. బీఆర్ఎస్ తన అధికారిక సోషల్ మీడియా వేదికగా తనపై చేస్తున్న దుష్ప్రచారానికి పార్టీ అధినేతగా కేసీఆరే బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో ఆయా సోషల్ మీడియాల్లో పోస్టుల ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆరే స్వయంగా క్షమాపణ చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో కూడా తనపై ఇలాగే తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేటీఆర్ ప్రశ్నలకు తాను గట్టిగా సమాధానం చెప్పిన తర్వాతనే తనపై ఇలాంటి దాడి మొదలైందని సీతక్క గుర్తుచేశారు.

# కూల్చివేతలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

ఏ చట్ట ప్రకారం కూల్చివేస్తున్నారో, కూల్చివేతలకు అమలు చేసే విధివిధానాలు ఏమిటో, అనుసరించే మార్గదర్శకాలు ఏమిటో తెలియజేసే వరకు కూల్చివేతలు ఆపాలని కోరింది. ప్రజావసరాలైన చెరువులు, కుంటలు, ఇతర నీటివనరులు, నాలాలు, పార్కులు, రోడ్లు వంటివి ఆక్రమణలకు గురైతే వాటి విషయంలో ముందుకు వెళ్లవచ్చని స్పష్టం చేసింది. నోటీసు ఇవ్వకుండా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎంఎ షరీఫ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై జస్టిస్ బి విజరుసేన్‌రెడ్డి సోమవారం విచారించి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. పది దశాబ్దాలనాటి ఆస్తిలో నిర్మాణమైన నీటి ట్యాంక్, కాంపౌండ్ వాల్ వంటివి హైడ్రా స్టాఫ్ తెల్లవారు జామున కూల్చేశారని లాయర్ చెప్పారు. సర్వే నెంబర్ 165 నుంచి 175, 212, 213లోని 36.37 ఎకరాల విషయంలో హైకోర్టు ఆర్డర్‌ను అడ్డంపెట్టుకుని మిగిలిన వెయ్యి ఎకరాలను కబ్జా చేసిన వాళ్లు కూడా అక్రమ నిర్మాణాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదులు చెప్పారు.దీనిపై హైకోర్టు పిటిషనర్లు సమర్పించిన వీడియోను పరిశీలించి హైడ్రా తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల చట్టం లేదంటే ఏ ఇతర చట్టాల కింద హైడ్రా విధులకు సంబంధించి ప్రామాణిక కార్యాచరణ విధానాలు లేదా మార్గదర్శకాలను కోర్టుకు నివేదించే వరకు కూల్చివేతలు చేయరాదని హైడ్రాను ఆదేశించింది. అంతర్గత రహదారులు, ప్రహరీ గోడల తొలగింపు వంటివి బలవంతపు చర్యలు చేపట్టరాదని కూడా ఆదేశించింది. సుప్రీం కోర్టుతో సహా ఇదే హైకోర్టు ఇచ్చిన పలు తీర్పుల్లో అక్రమ నిర్మాణాల తొలగింపుపై మార్గదర్శకాలను అమలు చేయాలన్న ఉత్తర్వులను అమలు చేయలేదని తప్పుపట్టింది. జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 374బి కింద హైడ్రాకు అధికారం దఖలైందనీ, అయితే హైడ్రా చేపట్టే చర్యలకు సరైన ప్రామాణిక విధానం ఏమిటో వందకుపైగా ఉన్న కేసుల్లో హైడ్రా హైకోర్టుకు చెప్పలేదని తేల్చింది. అందుకే ఆ విధానాలు చెప్పే వరకు కూల్చివేతలకు పాల్పడరాదని ఆదేశించింది. ఐలాపూర్ భూములకు సంబంధించి యథాతథస్థితి కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది. **హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం** సూరారం గ్రామం సిద్ధివినాయక నగర్‌లోని సర్వే నెంబర్ 105 పరిధిలో ఉన్న భూమి వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు నోటీసులు జారీ చేయకుండా పిటిషనర్ల భూమిలోకి ప్రవేశించి పబ్లిక్ నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయడం వంటి చర్యలు తీసుకోవడాన్ని ఆక్షేపించింది. ఈ విషయాలను సీరియస్‌గా పరిగణిస్తున్నట్టు ప్రకటించింది. హైడ్రా అధికారులు ఈనెల ఆరున ముందుగా నోటీసు ఇవ్వకపోగా కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా స్థలాల వద్దకు వచ్చి ఫెన్సింగ్, బోర్డులను ఏర్పాటు చేశారనీ, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి చట్టపరమైన ప్రక్రియలను ఉల్లంఘించారని పిటిషనర్ న్యాయవాది హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై హైడ్రా న్యాయవాది స్పందిస్తూ ఈ లేఅవుట్ 1978లో ఏర్పాటైందనీ, మొత్తం 102 ప్లాట్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. రెండు స్థలాలు పార్కు, ప్రజావసరాలకు చెందినవి ఉన్నాయని అన్నారు. పిటిషనర్లు రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఆ భూమి పార్కు కోసం నిర్దేశించినది కాబట్టి దరఖాస్తును పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. రక్షణ చర్యగా ఫెన్సింగ్ చేసినట్టు వివరణ ఇచ్చారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోలీస్ శాఖ వారి అవగాహన సదస్సు



**చౌటుప్పల్, ఏప్రిల్ 13,(వార్త పత్రిక);**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో 9వ వార్డులో పోలీస్ శాఖ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొన్నారు పోలీస్ శాఖ అవగాహన సదస్సు కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్,ట్రాఫిక్ సిఐ విజయ మోహన్,చైర్ పర్సన్ మాట్లాడుతూ వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, టూ వీలర్ వెహికల్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, అతివేగంగా వాహనాలు నడపరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు, తొమ్మిదో వార్డు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత : సర్పంచ్ ఆర్. నర్సిములు




**వార్త పత్రిక / ఉట్నూర్ మండలం :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తేదీ ఈరోజు నుండి 18/04/2026 వరకు రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రోగ్రాం ఉంటుంది. కావున దీనిలో భాగంగా తేదీ 13-4-2026 నాడు ఉట్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన విషయాల గురించి చర్చించే సమావేశం భాగంగా కొత్తపల్లి గ్రామ గౌరవ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆర్.నర్సిములు గారి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వాలంటీర్లను ఏర్పాటు చేసి వాళ్ల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్డు మీద వెళ్ళేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించి, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, వాహనాలను వేగవంతం నడపరాలని, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ పోలీస్ అధికారి దేవేందర్, గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు , ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు...

## హెల్మెట్ లేకుంటే గ్రామంలోకి ప్రవేశం లేదు కరంటోతు రాజు నాయక్ సర్పంచ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 13,(వార్త పత్రిక);**హెల్మెట్ లేకుండా మా గ్రామంలోకి ప్రవేశం లేదని చౌటుప్పల్ మండలంలోని ఎనగండి తండ గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. రోడ్డు ప్రమాదాల నివారణకు కచ్చితంగా పాటించాలని ఈ నిబంధన తీసుకువచ్చారు. ఎనగండి తండ మరియు దుబ్బగుండ్ల తండ గ్రామ ప్రజలకు ముఖ్య ప్రకటన గ్రామంలోకి ప్రవేశించే ద్విచక్ర వాహన దారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి హెల్మెట్ లేకుండా గ్రామంలోకి ప్రవేశం నిషిద్ధం మైనర్ బాలురు లేదా బాలికలు వాహనాలు నడిపితే,వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకొబడతాయి. ఇది గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎనగండి తండ గ్రామ పంచాయతీ గ్రామ సభలో నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరంటోతు రాజు నాయక్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు రఘు నాయక్,మోహన్ నాయక్,సునీత రాజు నాయక్,జ్యోతి పంతు నాయక్,కారొబర్ రాజు నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్ నాయక్,సొమ్లు నాయక్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మమత,శాంతి,దనమ్మ,సంతోష తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుమ్మనూరు నారాయణ గారు గుమ్మనూరు కమలమ్మ



**గుంతకల్లు ఏప్రిల్ 13 (వార్తాపత్రిక):-**గుంతకల్లు పట్టణం మార్కండేయ స్వామి ఆలయం నందుబి గుంతకల్లు పట్టణానికి చెందిన ప్రదీప్ గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి సోదరి వివాహ రిసెప్షన్ కు ముఖ్య అతిథులుగా ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లిగుమ్మనూరు నారాయణ గుమ్మనూరు కమలమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో గుమ్మనూరు నారాయణ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఆధ్వర్యంలో

**- 6 మరియు 24 వ వార్డులలో ఎన్ సి డి హెల్త్ క్యాంపులు**

**- మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్లు విశాల, డి.రాజు నాయక్**





**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 13:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు మరియు 24 వార్డ్ టీచర్స్ కాలనీ, మల్లికార్జున కాలనీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఆధ్వర్యంలో ఎమ్ .ఎల్ .హెచ్ .పి. వైద్యాధికారి డాక్టర్ సాదిక్ అహ్మద్, డాక్టర్ ప్రవీణ 6వ వార్డు డ 24 వ వార్డు ప్రజలకు ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో అగ్గనూరు బసవేశ్వర మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును 6వ వార్డు మరియు 24 వ వార్డు ప్రజలందరూ కూడా ఈ క్యాంపు లని సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ అందరికీ బీపీ పరీక్షలు, షుగర్ పరీక్షలు ఫ్రీగా చేసి, వచ్చిన వారందరికీ కావాల్సిన యొక్క మందులు ఫ్రీగా అందిస్తారని తెలియజేశారు. ఎడ్యుకేటర్ జె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము నడిపిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా. ఈరోజు 6వ వార్డు మరియు 24 వ వార్డు ల లో మెడికల్ క్యాంప్ లను నిర్వహించడం జరిగింది. ఇందులో అందరూ బీపీ పరీక్షలు , షుగర్ పరీక్షలు చేసుకుని మందులు తీసుకోగలరని చెప్పారు. అలాగే తెలంగాణ ప్రభుత్వము హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరం నుండి 15 సంవత్సరంల బాలికలకు, గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ , బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా హెచ్. పి . వి. వ్యాక్సినేషన్ ఇస్తుందని, ఇట్టి సమాచారాన్ని మీ ఇంటి చుట్టుపక్కల వాళ్ల కి, మీ కాలనీవాసులకు తెలియజేసి, 14 నుండి 15 సంవత్సరంలో ఉన్న బాలికలందరిని కూడా ప్రభుత్వాసుపత్రికి పంపాలని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం 6వ వార్డు లో 76 మందికి, 24 వ వార్డు లో 62 మందికి మెడికల్ చెకప్ లు చేసి అందరికీ మందులు ఇచ్చామని అని జె. శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సాదిక్ అహ్మద్, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎజుకేటర్ జె శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, 6వ వార్డు కౌన్సిలర్ డి. రాజు, కౌన్సిలర్ పెంటయ్య, మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్, 24 వ వార్డు అగ్గనూర్ విశాల, ఏ.ఎన్.ఎమ్ లు భారతి, సుకేలి మరియు కాలనీవాసులు ఎమ్ .జనార్ధన్, కాలనీ అధ్యక్షుడు అర్జున్ కుమార్, సెక్రటరీ శ్రీనివాసులు, రవికుమార్, నందిగామ సురేష్ , అమర్నాథ్ రెడ్డి, రామిరెడ్డి , నరసింహులు, బాలస్వామి , ఉమాపతి, రామారావు , సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీకాంత్, డి కృష్ణయ్య , 25వ వార్డు పెంటయ్య, అగునూరు నందు, అగునూరు రవితేజ (కిట్టు), జైహింద్ రెడ్డి, బబ్లు, వెంకట సాయి, శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఎన్.ఎమ్ లు భారతి, సుకేలి మరియు ఆశలు మొదలగువారు పాల్గొన్నారు.

# ఆధారాలు లేకుండా మంత్రి సీతక్కపై విమర్శలు చేయడం విలువలు లేని రాజకీయం రచన రావు



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**తెలంగాణ రాష్ట్రం మనకు విలువలు వారసత్వంగా ఇచ్చిన సమాజం సంస్కారం మన కుటుంబం వారసత్వ ఆస్తి అలాటి సమాజంలో మహిళను గౌరవించే పద్ధతి మనకు అనవాయితీ రాజకీయాల కోసం ఆధారాలు లేకుండా మహిళలను విమర్శన చేయడం సరియెంది కాదు మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం ప్రతి అంశం ప్రజలు గమనిస్తున్నారు రాజకీయ నాయకులు సమన్వయంతో ఆలోచనతో విచక్షణ కోల్పోకూడదు అని ప్రజలు కోరుకుంటున్నారు ఆధారాలు లేకుండా విమర్శనల చేయడం ప్రజలు గమనిస్తున్నారు బి ఆర్ స్ నాయకులు అబివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ వేదికగా కీర్తించిన విషయం మరిచారా? పది ఏళ్ళు పాలన చేసి తెలంగాణ రాష్ట్రంలో రాజ్యంగా సంస్థలను కులదోశారు ప్రజల హక్కులను నీరుగరచారు మీ పాలనలో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్
కీ పట్టం కట్టేరు ఇపుడు ఇపుడే రాష్ట్రంలో అబివృద్ధి జరుగుతుంది తెలంగాణ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తన కుటుంబ సమస్యలుగా భావించి మంత్రి సీతక్క ఒకటి ఒకటిగా పరిష్కారం చేస్తున్నారు బి ఆర్ స్ నాయకులు ప్రజల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే ప్రజా పాలనకు సహకరించాలి తప్ప ఇలాశీటివి రాజకీయాలను ప్రజలు క్షేమిమంచరు అన్నారు


ప్రజా పాలనలో ప్రతి అంశం నివేదికలు అసెంబ్లీలో చర్చ చేసి ప్రజల ఆమోదం మేరకు ప్రజలలో అమలు చేయడం జరుగుతుంది ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రజా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చెయ్యదు అని గుర్తుచేస్తున్నాం మంత్రి సీతక్క పై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే మహిళా లోకం ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పాల్సి ఉంటుంది అన్నారు
విలువలతో కూడిన రాజకీయం చేయాలి అని గుర్తుచేస్తున్నాం విమర్శన ఆత్మపరిశీలన రాజకీయంలో సాధారణం అన్నారు కాని రాజకీయాల కోసం మహిళల నాయకురాలు మంత్రి సీతక్క ను ఆధారాలు లేకుండా విమర్శన చేయడం నీచరాజకీయం అని గుర్తుచేస్తున్నాం అన్నారు ప్రజల అభివృద్ధి కోసం స్వపక్ష విపక్షాలు కలసి పని చేయాలి అని కోరుతున్నాము అందరి సమస్యలు ఓపిక గా విని పరిష్కారం చేయడం సీతక్క నైజం మీకు ప్రజా పాలనపై ఎలాంటి సమాచారం కావాలి అంటే తెలంగాణ ప్రభుత్వ వివిధ శాఖల వెబ్సైట్ లో పొందుపరిచి ఉంది చూసుకోవాలి అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల నిర్ణయం ఉమ్మడి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. బి ర్ స్ నాయకులు బేషరతుగా మంత్రి సీతక్కకీ క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ మైపతి రచన రావు

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన చెన్నం స్ఫూర్తి మోడల్ జూనియర్ కళాశాలలో ఘన సన్మానం చల్వాయి




**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**గోవిందరావు పేట మండలం, చాల్వాయి గ్రామంలోని మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో (941) మార్క్స్ తో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని చెన్నం స్ఫూర్తి విశేష విజయాన్ని సాధించి కళాశాలకే కాకుండా తన స్వగ్రామమైన వాజేడు గ్రామానికి గర్వకారణంగా నిలిచిందిసాధారణ కుటుంబానికి చెందిన స్ఫూర్తి తండ్రి ఆదినారాయణ ఆటో డ్రైవర్గా పనిచేస్తుండగా తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లోనూ కష్టపడి చదువుతూ తన లక్ష్యాన్ని సాధించిన స్ఫూర్తి పట్టుదల మరియు కృషి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో మొదటి సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో (941) ఉత్తమ ఫలితాలు సాధించి మోడల్ జూనియర్ కళాశాల ప్రతిష్టను పెంచిన స్ఫూర్తిని కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆమెకు పూలదండలు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువతో సన్మానించారుకళాశాల ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ, స్ఫూర్తి సాధించిన విజయం కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా పేద కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలుస్తుందని అన్నారు కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితులైనా విజయాన్ని సాధించవచ్చని ఆమె నిరూపించిందని పేర్కొన్నారుస్ఫూర్తి భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలిపింది ఆమెకు కళాశాల అధ్యాపకులు సిబ్బంది మరియు గ్రామస్థులు అభినందనలు తెలియజేసి మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ వీరాస్వామి రమేష్,రమ్య, షబానా సుల్తాన్,సిబ్బంది మరియు ఇతరులు పాల్గొని స్ఫూర్తిని అభినందించారు.

## రోజూ 24 నిమిషాల పాటు ఇష్టమైన సంగీతం వింటే మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు



సాధారణంగా సంగీతం వినడం మనసుకు శాంతినిస్తుందని అందరికీ తెలిసిందే. కానీ కేవలం 24 నిమిషాల పాటు ప్రత్యేకంగా రూపొందించిన సంగీతాన్ని వినడం ద్వారా ఆందోళన (ఆంగ్జయిటీ)ను గణనీయంగా తగ్గించవచ్చని తాజా క్లినికల్ ట్రయల్ వెల్లడించింది. ఔషధాలు లేకుండానే ఒత్తిడిని నియంత్రించేందుకు ఇది సులభమైన మార్గమని పరిశోధకులు చెబుతున్నారు. కెనడాలోని టొరొంటో మెట్రోపాలిటన్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఈ పరిశోధనలో, సంగీతాన్ని ఆడిటరీ బీట్ స్టిమ్యులేషన్ అనే పద్ధతితో కలిపి ఉపయోగించారు. ఇందులో ప్రతి చెవికి కొంచెం భిన్నమైన శబ్ద తరంగాలను వినిపించడం ద్వారా మెదడు ఒక రిథమ్‌ను సృష్టిస్తుంది. ఈ రిథమ్ మెదడు తరంగాలను ప్రభావితం చేసి, విశ్రాంతి, ఏకాగ్రత లేదా నిద్రకు అనుకూలమైన స్థితిని కలిగిస్తుంది. 24 నిమిషాలే ఎందుకు..?పరిశోధనలో భాగంగా పాల్గొన్న వారికి వివిధ సమయాల పాటు ప్రత్యేకంగా రూపొందించిన ఆడియోలను వినిపించారు. ఈ పరీక్షల్లో 24 నిమిషాల వినికిడి సమయం అత్యుత్తమ ఫలితాలను ఇచ్చిందని తేలింది. ఈ వ్యవధి తరువాత పాల్గొన్నవారు తాము మరింత ప్రశాంతంగా, ఒత్తిడి తగ్గినట్లుగా, భావోద్వేగంగా సమతుల్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ అధ్యయనంలో మరో ముఖ్యమైన విషయం స్వీట్ స్పాట్ భావన. తక్కువ సమయం సంగీతం విన్నప్పటికీ కొంత ప్రయోజనం కనిపించినా, అది ఎక్కువగా లేదు. అదే విధంగా, చాలా ఎక్కువసేపు వినడం కూడా అదనపు ప్రయోజనాన్ని ఇవ్వలేదు. కాబట్టి 24 నిమిషాలు అత్యంత సమర్థవంతమైన సమయంగా గుర్తించారు. ఆందోళన ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఒక ప్రధాన మానసిక ఆరోగ్య సమస్య. దీనికి ప్రత్యామ్నాయంగా ఔషధాలు కాకుండా ఇతర మార్గాలను అన్వేషిస్తున్న వారికీ ఈ విధానం ఉపయోగపడుతుంది. సంగీత ఆధారిత చికిత్సల ముఖ్య ప్రయోజనాలు ఏమిటంటే ఇవి సులభంగా అందుబాటులో ఉండటం, తక్కువ ఖర్చుతో ఉండటం, రోజువారీ జీవితంలో సులభంగా అమలు చేయగలగటం. మానసిక ఆరోగ్యానికి మేలైన పద్ధతి..సంగీతం మెదడుపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు.

# ఆకాశాన్నంటుతున్న బిల్డింగులు అనుమతులు ఉంటే ఒట్టు

- పుట్టగొడుగుల్లా నిర్మాణాలు పట్టించుకోని అధికారులు
- అధికారుల ఉదాసీనత వైఖరి వల్లే జీవో 111 కు తూట్లు
- అనుమతి లేని నిర్మాణాలపై అధికారుల స్పందన ఏది
- నిర్మాణాల నియమ నిబంధనలు గాలికి





**వార్త పత్రిక, రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 :** శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని మధురానగర్ ఆర్బీనగర్ తదితర ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఆకాశం తాకే అంతస్తుల నిర్మిస్తున్న అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జంట జలాశయాల పరిరక్షణ కోసం నిర్మూలించడం కోసం 1996లో అప్పటి ప్రభుత్వం జీవో 111 నిబంధనలు అమల్లోకి తీసుకువచ్చింది ఈ నిబంధనల ప్రకారం జి ప్లస్ టు వరకే నివాసయోగ్యమైన గృహాలు నిర్మించుకోవచ్చు, కానీ శంషాబాద్ కు అంతర్జాతీయ విమానాశ్రయం రాకతో పరిస్థితులన్నీ మారిపోయాయి భూములు కోట్ల విలువ పలుకుతుండడంతో నిబంధనలు గాలికొదిలేసి రియాల్టర్లు రంగ ప్రవేశం చేసి వేల విలువ చేసే భూములను లక్షల వరకు కోట్ల వరకు విలువ ఉండే విధంగా మార్పు రావడంతో నిర్మాణదారులు జి ప్లస్ టు వరకు నివాసయోగ్యమైన ఇళ్ల నిర్మాణం చేపటు ట్కోవాలి కానీ ఈ ప్రాంతంలో జీవో 111 నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున కమర్షియల్ కాంప్లెక్స్ లు హిస్టారీతిగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల అలసత్వం ప్రజాప్రతినిధుల సహకారంతో శంషాబాద్ లో ఆర్.బి నగర్, మధుర నగర్, శ్రీనివాస ఎంక్లేవ్, సామా ఎన్క్లేవ్,రాయల్ విల్లాస్, తదితర ప్రాంతాల్లో అడ్డగోలుగా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలు గాలికి వదిలేసి బహులంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని పలుచోట్ల జీవో నిబంధనలను విస్మరించి అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టా రీతిగా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్మిషన్లు జి ప్లస్ టు వర్క్ తీసుకొని కమర్షియల్ కాంప్లెక్స్ గా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారుల స్పందన లేకపోవడంతో ఇదే అదునుగా భావించిన నిర్మాణ దారుడు పెద్ద ఎత్తున ఆకాశ హ ర్మ్యాలను నిర్మాణం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా పలుచోట్ల పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్న అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో ఎందుకు నిర్మాణదారులపై నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదో వివరణ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. పేదవాడు చిన్న ఇల్లు కట్టుకుంటే ఆమె మేఘాల మీద వచ్చి నిబంధనలు ఉన్నాయంటూ చర్యలు చేపట్టే అధికారులు నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులపై అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదో ప్రజాప్రతినిధులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంలో మతలభేమిటో అర్థం కాని విషయం గా మారిందని ఇప్పటికైనా బహుళ అంతస్తుల నిర్మాణాలపై నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళా సమస్యల పై నిరంతరం పోరాటం

- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



**చౌటుప్పల్, ఏప్రిల్ 13,(వార్త పత్రిక);**చౌటుప్పల్ పట్టణంలో 12వ వార్డులు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వం చేర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అను రాధ మాట్లాడుతూ అన్ని మండలాలలో గ్రామాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు 2500 ఇస్తానని ఇవ్వలేదు.

చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇవ్వలేదు అవి ఎప్పుడు ఇస్తారు అని అన్నారు. మహిళా సమస్యల పైన నిరంతరం పోరాడేది అఖిల భారత ప్రభుత్వం మహిళా సంఘం అని మహిళలు ఐద్వా లో అధిక సంఖ్యలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, పట్టణ నాయకురాలు చింతల రజిత, సుజాత, ప్రశాంతి, లావణ్య, అమరావతి, ఉష, శ్రావణి ,సరిత తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో కాంగ్రెస్ పాలన నడుస్తుందా- కబ్జాల పర్వం నడుస్తున్నదా


- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే భూములు కబ్జాల కు గురవుతున్నాయి
- శంషాబాద్ లో 300 కోట్ల విలువైన ఫారెస్ట్ ల్యాండ్ భూకబ్జా.
- యదేచ్ఛగా ఆక్రమిస్తున్న స్పందించకపోతే ఎలా
- అధికారులు స్పందించండి ఇది ప్రజల ఆస్తి ప్రభుత్వ ఆస్తి
- ఈ వెంచర్ లో సామాన్యులు ప్లాట్లు కొని మోసపోవద్దు
- బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ






**వార్త పత్రిక, రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 :** ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే భూములు ఆక్రమణలు గురవుతున్నాయని కోట్ల విలువ చేసే భూములు కనుమరుగవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా కు గురవుతున్న భూములను కాపాడాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని కొత్వాల్ గూడ డివిజన్ లో 626 సర్వే నెంబర్ లో కబ్జాల గురవుతున్న భూములను టిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అక్రమ లేఔట్ల పనులను మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 626 సర్వే నెంబర్ లో గల 176 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ లో 9.5 ఎకరాల భూమిని బడా బాబుల అండ దండలతో యథేచ్ఛగా కబ్జా చేసి వెంచర్ లేఔట్ చేసి సామాన్య ప్రజలకు ప్లాట్లు గా అమ్మి మోసం చేసే ప్రయత్నం చేస్తునన్నారని బీఆర్ నాయకులు అన్నారు. బిఅర్ ఏస్ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ మీడియా తో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఈ భూముల్లో కొందరు అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు అమ్ముకుంటున్న గత కొన్ని రోజులుగా మీడియా లో కథనాలు వస్తున్నప్పటికీ పట్టించుకోకుండా ప్రభుత్వ స్థలాలు యదేచ్ఛగా కబ్జాల పర్వం కొనసాగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కావడం లేదన్నారు.ఈ భూమి విషయంలోఎందుకు రక్షకులే భక్షకులైనారు? చెప్పాల న్నారుఎందుకు అధికారులు అంధులైనారు?ఎందుకు ఆర్టై నుండి కలెక్టర్ దాకా చూసి చూడనట్టు కళ్ళు ముసుకుంటున్నారు?ఎందుకు ప్రజాప్రతినిదులే ప్రజలను దీని జోలికి రావొద్దని చంపుతామని బెదిరిస్తున్నారు?ఈ భూకబ్జా లో పెద్ద పెద్ద నాయకులు ఉన్నారు మీరు దిని జోలికి రావొద్దని బెదిరిస్తూన్నారంటే తెలంగాణలో కాంగ్రెస్ పాలనన నాడుస్తున్నదా లేదా కబ్జాల రేస్ నడుస్తున్నదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తన పార్టీలోకి తీసుకున్న నాయకులకు మీరు ఎక్కడైనా ఏదైనా కబ్జాలు చేసుకోవచ్చు అని క్లియరెన్స్ ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. దీని మీద ఇంకా కళ్ళుమూసుకుని ఉన్నట్టు కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ అక్రమ వెంచర్ లో సామాన్యులు ఎవరు ప్లాట్ కొని మోసపోవద్దని ఇది గవర్నమెంట్ భూమి ఎప్పటికైనా మళ్ళీ ప్రభుత్వం అధీనం లోకి రావాల్సిందే నాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఅరెస్ శంషాబాద్ జి ఎచ్ ఎం సీ డివిజన్స్ 119 ,118 అధ్యక్షులు కొనమొల్ల శ్రీనివాస్,కొలను ప్రదీప్ రెడ్డి , కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసింహ రాచమల్ల,మహిళ అధ్యక్షులు పడమటి పరిమేశ్వరి గారు 118 డివిజన్ జనరల్ సెక్రటరీ చిన్నగండు రాజేందర్,మంచర్ల శ్రీనివాస్,మల్లేష్ ముదిరాజ్, యువ నాయకులు రమేష్ రాథోడ్ , శేఖర్, రాచమల్ల కార్తిక్, బక్క శ్రీకాంత్, చంద్రశేఖర్,గుంటి చరణ్, వత్తెల యాదయ్య, సీనియర్ నాయకులు హనుమంతు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్ నిర్మించాలని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రాగునీటి వసతిని కల్పించాలని కోరిన రంగారెడ్డి జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం




**వార్త పత్రిక షాద్ నగర్ ఎప్రిల్ 13:**తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘము, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ వారికి వివిధ అంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. మండలానికి ఒక కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అనగా మహిళలు పనిచేసే చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని కార్యాలయాలలో మరుగుదొడ్లు నిర్మాణం కొరకు మరియు సుమారు 500 ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్.వో వాటర్ ప్యూరిఫైయర్స్ ఏర్పాటు కొరకు వినతి పత్రం సమర్పించడం జరిగినది.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మరుగుదొడ్ల నిర్వహణ చేపడతామని ఎంపీ హామీ ఇచ్చారు. అదేవిధంగ ఎంపి సూచనలతో వెటర్నరీ క్లినిక్ కి కావాల్సిన మౌలిక సదుపాయాలు, త్రాగునీరు వంటి సౌకర్యాలు చేపడతామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు శ్రీ సూరజ్ కుమార్ పట్నాయక్, చీఫ్ జనరల్ మేనేజర్ మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ పి కైలాష్ కాంత్ తెలిపారు.తదుపరి జిల్లా గెజిటెడ్ అధికారుల రంగారెడ్డి డైరీని ఎంపీ కి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె రామారావు, శ్రీనివాస్ కుమార్ నోరి శ్రీమతి శాంతి శ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ ఉమెన్స్ వింగ్ ట్రెజరర్ శ్రీమతి జి.శాంతి, శ్రీ జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి పి.శ్రీలత, వికలాంగుల పునరావాస కేంద్ర ప్రతినిధి రమేష్ బిక్షపమ్మ, జ్ఞానేశ్వరి,సుగుణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్




**వార్త ప్రతిక :-తొర్రూరు :**రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనమ్ శ్రావణ్ కుమార్ అన్నారు.ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా.పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అరైవ్ సేఫ్--అలైవ్ సేఫ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై జి. ఉపేందర్ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని కోరారు.

రోడ్డు పైకి వచ్చే ప్రతి వాహనానికి అన్ని పత్రాలు ఉండాలని, లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, లైసెన్సు లేకుండా వాహనం నడిపితే శిక్ష తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, కౌన్సిలర్లు, స్థానికులు.తదితరులు.పాల్గొన్నారు.

# కడుపు నొప్పి తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య



**తుగ్గలి ఏప్రిల్ 13 (వార్తాపత్రిక):-**జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో లోని దిగువ చింతలకొండ గ్రామానికి చెందినటువంటి కోనేటి శివ, వయసు 23 సంవత్సరాలు, పెళ్లి కాలేదు .తనకు ఉన్న కడుపునొప్పి కి గత అయిదు సంవత్సరముల క్రితం అపెండిక్స్ ఆపరేషన్ చేసినప్పటికీ అతనికి అప్పుడప్పుడు అది బాధిస్తుండగా ఈ రోజు సదరు కడుపు నొప్పి ఎక్కువ బాధించడముతో జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవ్వరు లేని సమయములో తన ఇంటిలో ఉదయం 10 గంటలకు పై కప్పుకు ఉన్న కొండకి తాడుతో ఉరి వేసుకొని చనిపోయినాడు అని తన తండ్రి జగదీశ్వరయ్య ఈ దినం ఇచ్చిన పిర్యాదు మేరకు జొన్నగిరి పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడమైనది.

# మండల ప్రజల కష్టసుఖాల్లో తోడుంటాం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి




**వార్త ప్రతిక :-తొర్రూరు :**స్థానికులు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల కష్టసుఖాల్లో తోడుంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి,జక్కా ఇంద్రసేనారెడ్డిలు సోమవారం మండలంలోని చీకటయపాలెం గ్రామానికి చెందిన కొండ అక్షయ (18), ఉడుత వెంకటమ్మ (55), కర్కాల గ్రామానికి చెందిన సంకినేని లసుమయ్య(70)లు వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. అనంతరం ముగ్గురు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున 75 కేజీల బియ్యం, ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున రూ.9 వేల రూపాయలు నగదు అందజేశారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.పేద బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదురాల చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సదాకర్, ఆయా గ్రామాల సర్పంచ్లు చిదురాల కృష్ణమూర్తి,ఎర్ర వెంకటరెడ్డి,మడిపల్లి, చీకటయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, దిండి వీరయ్య, ఉప సర్పంచ్లు సరస్వతి శేఖర్, సమత హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోకాటి వెంకన్న, రావుల వెంకటరెడ్డి,ఎర్ర మల్లారెడ్డి,చిరబోయిన కృష్ణ యాదవ్ ,వల్లపు రాఘవులు, సంపత్,అశోక్, సాయి రెడ్డి, సరిత, సురేష్, రేణుక, సైదా,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గద్దల పరశు రాములు,యర్రం రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల

- ఒకేషనల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన కళాశాల







**వార్త ప్రతిక :-తొర్రూరు :**ఇంటర్మీడియట్ ఫలితాల్లో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు.ఒకేషనల్ జూనియర్ కళాశాలల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి తిరుగులేని కళాశాలగా నిరూపించారు.ఎమ్ ఎల్ టీ ద్వితీయ సంవత్సరంలో దయ్యాల సౌమ్య 960/1000 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించారు.ఎం పి హెచ్ డబ్ల్యూ కోర్సు ఫస్టియర్ విద్యార్థిని నాగేశ్వరి 463/500 సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది.

ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు ఫస్టియర్ లో గుగులోతు నాగేశ్వరి 463, లకావత్ అంజలి 452, ఎడెల్లి భవాని 452, గుగులోతు రాజేశ్వరి 444, సిహెచ్ సైని 418, బానోత్ కళ్యాణి 401 మార్కులతో సత్తా చాటారు. ఎం పి హెచ్ డబ్ల్యూ.సెకండ్ ఇయర్ లో.మిడతపల్లి రమ్య 946/1000 మార్కులతో ఔరా అనిపించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు సాగర్,శ్రీను.అభినందించారు. ఈ సందర్భంగా.వారు.మాట్లాడుతూ.ఇంటర్ ఫలితాల్లో గతేడాదితో పోలిస్తే ఈసారి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగిందని, అధ్యాపకుల కృషితో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు. సాధిం చారన్నారు. అందరి కృషితో ఈ సారి కళాశాలలో ఇంటర్ ఫలితాలు ఆశించిన రీతిలో వచ్చా యని, విద్యార్థులు కూడా కష్టపడి చదవడంతో మెరుగైన ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 60 కుర్చీలు అందజేత




వార్త ప్రతిక :-తొర్రూరు :లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన సోమవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి డాక్టర్ రాం నర్సయ్య 20, కోనే ప్రభాకర్ 20, బోనగిరి శంకర్ 20 కుర్చీల చొప్పున మొత్తం రూ.36వేల విలువ గల 60 కుర్చీలను అందజేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో షుగర్,బీపీ టెస్టులు నిర్వహించి మజ్జిగ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మేటి వెంకట్ రెడ్డి, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, పిఆర్సి డాక్టర్ యాదగిరి రెడ్డి, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, ఆర్ఎస్ తంగళ్ళపల్లి వెంకటేశ్వర్లు, జాయింట్ ట్రెజరర్ రమణారెడ్డి, కాబోయే సెక్రెటరీ వెంకటేశ్వర రెడ్డి, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకెళ్లాలి

**- ఐసిడిఎస్ సిబ్బందికి ఫోన్లు అందజేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**




వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 13, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో మహిళా మండలి కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై య్యారు. ఈ సందర్భంగా ఏ ఎల్ ఐ ఎం సి ఓ వారి ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఆఫీస్ దివ్యాంగులకు 107 మందికి వారికి కావలసిన ఉపకరణాలను ఎంపీ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా ఐ సి డి ఎస్ సిబ్బందికి వారి సేవలను సమర్ధవంతంగా నిర్వహించడానికి టీచర్స్ కి ఎంపీ చేతుల మీదుగా ఫోన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికార ఎలక్షన్ గా ప్రతి ఒక్కరు ముందు అడుగు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐఎంసిఓ చైర్మన్ సూరజ్ కుమార్ పట్నాయక్, రంగారెడ్డి డిడబ్ల్యుఓ శ్రీలత, మహేశ్వరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శాంతి శ్రీ, సూపర్వైజర్స్ బిక్షపమ్మ, సుగుణ, జ్ఞానేశ్వరి, ఐసిడిఎస్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్స్, వివిధ గ్రామాల నుండి వచ్చిన దివ్యాంగులు, ఏ ఎల్ ఐ ఎం సి ఓ స్టాఫ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 204 మంది వికలాంగులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి ఎస్ ఆర్ నిధుల తో త్రీ వీలర్ సైకిల్ అందజేత

**- వికలాంగులకు అన్ని విధాలుగా సహకరిద్దాం**




వార్త పత్రిక, రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 : వికలాంగులకు అన్ని విధాలుగా సహకరించాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సోమవారం అర్హులైన సుమారు 204 మంది వికలాంగులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐ ఓ సి ఐ) నిధుల ద్వారా అలింకో సంస్థ ఆధ్వర్యంలో త్రీ వీలర్ సైకిల్, చార్జింగ్ త్రీ వీలర్ సైకిల్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామస్తులు గొంగళ్ల లలిత త్రీ వీలర్ సైకిల్ గోసి రాజుకు చార్జింగ్ త్రీ వీలర్ సైకిల్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాతుకు శ్రీనివాస్ యాదవ్, భాజపా కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంగ్లీ పై ఆరోపణలు సరికాదు



వార్త ప్రతిక :-తొర్రూరు :ప్రముఖ గాయని మంగ్లీ పై జరుగుతున్న అసత్య ఆరోపణలు సరికాదని తొర్రూరు మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారావత్ జై సింగ్.నాయక్.అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య గిరిజన కుటుంబం నుండి వచ్చి తన అద్భుతమైన ప్రతిభతో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న మంగ్లీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు కావాలనే విషప్రచారం చేస్తున్నారని, తప్పుడు నిందలతో ఆమెను అణిచివేయాలని చూస్తే యావత్ గిరిజన సమాజం చూస్తూ ఊరుకోదన్నారు.తక్షణమే ఆమెపై చేస్తున్న కుట్రపూరితమైన విమర్శలను.మానుకోవాలని,గిరిజన బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

## నూతన ఎస్వీ ఆన్లైన్ సర్వీస్ షాపు ప్రారంభోత్సవం

## ప్రారంభించిన పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం



చౌటుప్పల్, ఏప్రిల్ 13,(వార్త పత్రిక);చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఈరోజు ఎస్వీ ఆన్లైన్ సర్వీసెస్ దుకాణమును పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం ప్రారంభించారు.సత్యం మాట్లాడుతూ యువత చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వతహా ఉపాధి ఏర్పాటు చేసుకొని తాము చేసుకుంటూ మరో 10 మంది యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు పంతంగి ఉప సర్పంచ్ బోయ సదానందం శ్వేత ఏర్పాటు చేసిన ఎస్వీ ఆన్లైన్ దుకాణమును ప్రారంభించారు.ఈ సర్వీసెస్ ని చౌటుప్పల్ గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సప్పిడి వెంకట్ రెడ్డి,పాలకుల జంగయ్య,వెంకటేశం, లింగారెడ్డి,రామకృష్ణారెడ్డి, చినుకాని మల్లేశం,బోయ రామచంద్రం,బోయ మల్లేష్, శాంతి కుమార్,మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పోడు భూముల్లో ఫారెస్ట్ దాడులు ఆపాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి నాగయ్య డిమాండ్**




ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :సిపిఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ నాగయ్య హాజరై మాట్లాడుతూ గత వారం రోజులుగా ఫారెస్ట్ అధికారులు వలస ఆదివాసి గుడాలపై పడి దౌర్జన్యంగా సాగు భూముల్లో కందకాలు తవ్వుతున్నారని ఇదేమి పద్ధతి అని నిలదీస్తే మిమ్మల్ని ఇక్కడ నుండి వెళ్ళగొట్టి గుడిసెలు జెసిబి లతో కొలగొట్టి మీ భూముల్ని మొత్తం ఆక్రమించుకుంటామని బెదిరిస్తున్నారని నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఫారెస్ట్ అధికారులకు పోడు భూముల పై ఉన్న శ్రద్ధ తునికాకు మోడు నరికించడంపై లేదు కానీ కోట్లాది రూపాయలు 2020 నుండి రావలసిన తునికాకు బోనస్ ను ఫారెస్ట్ ఉన్నత అధికారులు వాళ్ళ ఖజానాల్లో పెట్టుకుంటే సిపిఎం రాష్ట్ర నాయకులు పోరాడి ఆ డబ్బులు క్రిందికి తీసుకువస్తే అట్టి డబ్బులు తునికి ఆకు సేకరణ చేసిన కూలీలకు పంచకుండా కుంభకోణం చేసి అధికారులే దండుకున్నారని(మాయం) చేశారని తునికాకు మోడెం (ప్రునింగ్) చేయకుండా చేసినట్లు లేదంటే ఎంతోకొంత చెల్లించి చేయించినట్లు నమోదు చేయించుకుంటున్నారని ఎవరైనా ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తే వాటికి సంబంధించిన లిస్టు కలలేదార్ల వద్ద ఉంటుంది ఆ లిస్టులు తీసుకురండి అని బుకాయిస్తున్నారని ఫారెస్ట్ అధికారులపై మండిపడ్డారు అదేవిధంగా జాతీయ రహదారులపై ఎలాంటి టోల్గేట్స్ పెట్టే అర్హత లేకున్నా అది ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దండుకుంటున్నారని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం పునరాలోచన చేసి ఎంతవరకు అయితే సాగులో ఉందో అట్టి భూమిని వదిలేసి ట్రెంచ్ ఏర్పాటు చేసుకొని వాళ్ళని ఆందోళనకు గురి చేయొద్దని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోడు వ్యవసాయదారున్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ. పోదిల్లా చిట్టిబాబు. టిఎల్ రవి. ఎండి యాకూబ్. బండారి నరసింహులు. తోలెం కృష్ణయ్య. అంకుషావలి. బాలాజు రమేష్. లాజర్. రెడ్డి వెంకట్ రెడ్డి. సమ్మయ్య. దేవయ్య. గంగరాజు. సంజీవ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై చైతన్యం..

# షాపూర్ నగర్‌లో 'అరైవ్ అలైవ్' ప్రచారం




వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13: రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం కింద జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు, టీఎస్ఆర్టీసీ సిబ్బంది షాపూర్ నగర్ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా సోమవారం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, జీడిమెట్ల టీఎస్ఆర్టీసీ బస్ డిపో మేనేజర్, సిబ్బంది ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తాలో ప్రచారం నిర్వహించారు.

ఏప్రిల్ 13 నుంచి 18 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. నియమాలు పాటించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి కారణంగా కుటుంబాలకు కలిగే నష్టాలపై చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నియమాలు పాటించాలని సూచించారు.

కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ అధికారులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహన దారులకు కౌన్సెలింగ్ నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ భద్రతే ముఖ్యమని అధికారులు తెలిపారు.

# ఐపీఎల్ బెట్టింగ్ రంగుల ప్రపంచంలో చిక్కుకుంటున్న చీకటి బతుకులు

**-క్రికెట్ మత్తులో చిక్కుకున్న జీవితాలు...అప్పుల ఊబిలో ఆత్మఘోష..ఇది ఆట కాదు,అదృశ్య మృత్యుపాశం**

**-నీ ఫోన్ నీ కళ్లముందే నీ సమాధిని తవ్వుతోంది...మేల్కోయువతరా**




వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 13 :యువత అంటే దేశానికి వెన్నెముక..తల్లిదండ్రుల ఆశల దీపం.కానీ నేడు ఐపీఎల్ బెట్టింగ్ అనే భయంకరమైన రక్కసి ఆ దీపాలను ఆర్పేస్తోంది.స్క్రీన్ మీద కనిపించే అంకెలు,రంగులు నిన్ను మాయ చేస్తున్నాయి.ఒక్క క్షణం నీ విచక్షణను పక్కన పెట్టి ఆలోచించు..నువ్వు గెలుస్తున్నావా?లేక నీ జీవితాన్ని పణంగా పెడుతున్నావా?నువ్వు వాడే ఆ బెట్టింగ్ యాప్స్ కేవలం డబ్బును మాత్రమే కాదు,నీ వ్యక్తిగత డేటాను కూడా దొంగిలిస్తాయి.నువ్వు గమనించకుండానే నీ కెమెరా,నీ మైక్రోఫోన్,నీ లొకేషన్ బుకీల చేతుల్లోకి వెళ్తాయి.అవతలి వ్యక్తికి తెలియకుండా నువ్వు బెట్టింగ్ పెడుతున్నాను అనుకుంటున్నావు..కానీ అవతలి వ్యక్తి(బుకీ)కి నీ బ్యాంక్ బ్యాలెన్స్ నుంచి నీ ఫోన్ గ్యాలరీ వరకు అన్నీ తెలుసు.నువ్వు ఒక కీలుబొమ్మవి మాత్రమే!బెట్టింగ్ అనేది కేవలం ఆర్థిక సమస్య కాదు,అదొక భయంకరమైన మానసిక రోగం.నిద్రలేని రాత్రులు ప్రతి బంతికి నీ గుండె వేగం పెరగడం,ఓడిపోతే వచ్చే కోపం,ఆందోళన నీ మెదడును నాశనం చేస్తాయి.ఆరోగ్య పతనం చిన్న వయసులోనే బీపీ,ఒత్తిడి,డిప్రెషన్ బారిన పడి యువత ప్రాణాలు కోల్పోతున్నారు.నువ్వు ఉండాల్సింది మైదానంలో లేదా జిమ్‌లో..ఆసుపత్రి బెడ్ మీద కాదు!నీ తల్లిదండ్రులు నిన్ను ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నారు.బెట్టింగ్ యాప్ లో రేట్లు చూడటం మానేసి,నీ పుస్తకాల్లోని పాఠాలు చూడు.నువ్వు ఐపీఎల్ లో సంపాదించే ఆ వందలు,వేల రూపాయలు నీ చదువు ఇచ్చే"గౌరవప్రదమైన ఉద్యోగం"ముందు ఎందుకు పనికిరావు.ఉన్నత స్థానంలో కూర్చుని సమాజాన్ని శాసించే స్థాయికి వెళ్లాలి గానీ,బుకీల ముందు చేతులు కట్టుకుని నిలబడే స్థాయికి దిగజారకు.క్రికెట్ అనేది ఒక కళ,ఒక ఉద్వేగం.దానిని ఆటగా మాత్రమే చూడు."ఆటను నువ్వు ఆస్వాదించాలి...కానీ ఆ ఆట నిన్ను ఆస్వాదించకూడదు (మింగేయకూడదు)"ఆటగాళ్లు మైదానంలో చెమట చిందించి కోట్లు సంపాదిస్తున్నారు..నువ్వు మాత్రం నీ ఇంట్లో ఫ్యాన్ కింద కూర్చుని నీ తల్లిదండ్రుల కష్టార్జితాన్ని బుగ్గిపాలు చేస్తున్నావు.మన రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది అత్యంత తీవ్రమైన నేరం.తెలంగాణ గేమింగ్ చట్టం-1974(సవరణ 2017)ప్రకారం ఇక్కడ 'గేమ్ ఆఫ్ స్కిల్' అనే మాటే లేదు.ఆన్‌లైన్‌లో రూపాయి పందెం కాసినా అది చట్టరీత్యా నేరమే.పట్టుబడితే మొదటిసారి 6 నెలల జైలు,రెండోసారి పట్టుబడితే 2 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు భారీ జరిమానా తప్పదు.బెట్టింగ్ నిర్వహించే బుకీలతో లేదా అక్రమ యాప్స్‌తో సంబంధం కలిగి ఉండటం క్రిమినల్ కాన్స్పిరసీ(కుట్ర)కిందకు వస్తుంది.పోలీసులు నీపై సెక్షన్ 420(మోసం)మరియు 120బి(నేరపూరిత కుట్ర) కింద కేసు నమోదు చేస్తే,కోర్టుల చుట్టూ తిరగడానికే నీ జీవితం సరిపోతుంది.ఇది నీ క్యారెక్టర్‌పై చెరిపివేయలేని మాయని మచ్చగా మిగిలిపోతుంది.చదువుకున్న యువతకు ఇది అతిపెద్ద శాపం.ఒక్కసారి నీపై బెట్టింగ్ కేసు నమోదై ఎఫ్ఐఆర్ లో నీ పేరు చేరితే,నీకు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం రావడం అసాధ్యం.ప్రైవేట్ కంపెనీలు బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్‌లో నిన్ను తిరస్కరిస్తాయి.నీ చేతిలో ఉన్న డిగ్రీ పట్టా కేవలం ఒక కాగితం ముక్కలా మిగిలిపోతుంది.బెట్టింగ్ యాప్స్‌లో నువ్వు చేసే లావాదేవీలు సైబర్ పోలీసుల నిఘాలో ఉంటాయి.అనుమానాస్పద లావాదేవీలు జరిగితే కింద నీ బ్యాంక్ అకౌంట్లు వెంటనే ఫ్రీజ్ చేయబడతాయి.అంతేకాదు,ఆ డబ్బు దేశ వ్యతిరేక శక్తులకు లేదా విదేశాలకు హవాలా మార్గంలో వెళ్తుంటే,నిన్ను దేశద్రోహిగా పరిగణించే ప్రమాదం ఉంది.చట్టం దృష్టిలో నువ్వు కేవలం ఒక నేరస్థుడివి మాత్రమే.నీ భవిష్యత్తు నీ చేతుల్లోనే ఉంది...ఆలోచించు!

# పోషణ పక్వాడ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




పత్తికొండ ఏప్రిల్ 13 (వార్త పత్రిక):-పత్తికొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం 8 వ "పోషణ పక్వాడ" పోస్టర్‌ను ఎమ్మెల్యే కే.ఈ శ్యాంకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ శాఖ సిడిపిఓ పి.లలిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యాంకుమార్ మాట్లాడుతూ, సమాజంలో తల్లి-శిశు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, సరైన పోషకాహారం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని తెలిపారు. "పోషణ పక్వాడ" కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల ఆహారం, పోషక విలువలపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి ఇంట్లో పోషకాహారం పై శ్రద్ధ పెంచి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామస్థాయిలో అంగన్‌వాడి కేంద్రాలు, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "పోషణ పక్వాడ" ర్యాలీ కార్యక్రమాన్ని ఎంపీడీవో కవితా రెడ్డి ప్రారంభించారు ఎంపీడీవో ఆఫీస్ నుంచి ఐసిడిఎస్ ఆఫీసు వర కు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ త్రివేణి, అంబిక మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజాలు.. పర్వతపూర్ బ్లాక్‌లో టైటానియం, లేటరైట్ నిక్షేపాలు



**సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నట్లు జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (+ూ×) గుర్తించింది. జహీరాబాద్‌కు కేవలం 15 కిలోమీటర్ల దూరంలోని పర్వత పూర్ ప్రాంతంలో వనేడియం, టైటానియం, అల్యూమినస్ లేటరైట్ వంటి విలువైన ఖనిజ బ్లాకులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఖనిజాల వెలికితీత కోసం ఈ–వేలం ప్రక్రియను కేంద్ర గనుల శాఖ ఇప్పటికే ప్రారంభించింది. ఈ వేలంపై జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు అవగాహన కల్పించేందుకు కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నేతృత్వంలో నేడు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో భారీ రోడ్‌షోను నిర్వహిస్తున్నారు.జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం ప్రకారం.. సుమారు 335.50 హెక్టార్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న పర్వతపూర్ బ్లాక్‌లో దాదాపు 15.25 మిలియన్ టన్నుల వనేడియం నిక్షేపాలు ఉన్నట్లు తేలింది. వనేడియం అనేది అత్యంత అరుదైన ఖనిజం, దీనిని ప్రధానంగా స్టీల్ తయారీలో బలాన్ని పెంచడానికి, అత్యాధునిక బ్యాటరీల తయారీలో ఉపయోగిస్తారు. వీటితో పాటు 87 మిలియన్ టన్నుల అల్యూమినస్ లేటరైట్ నిక్షేపాలు కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. ఇవన్నీ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ, రక్షణ రంగం, స్వచ్ఛ ఇంధన సాంకేతికతలకు వెన్నెముక వంటివని నిపుణులు చెబుతున్నారు.దేశవ్యాప్తంగా ఏడో విడతలో భాగంగా వేలం వేస్తున్న 19 కీలక ఖనిజ బ్లాకుల్లో పర్వతపూర్ ఒకటి. ఇందులో టంగ్‌స్టన్, లిథియం వంటి భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజాలు కూడా ఉన్నాయి. పర్వతపూర్ బ్లాక్ రోడ్డు, రైలు మార్గాలకు చేరువలో ఉండటం వల్ల రవాణా పరంగా పెట్టుబడిదారులకు ఇది గొప్ప అవకాశంగా కనిపిస్తోంది. ఈ మైనింగ్ ప్రాజెక్టులు పట్టాలెక్కితే స్థానికంగా ఉపాధి పెరగడమే కాకుండా.. రక్షణ, పారిశ్రామిక రంగాల్లో భారత్ స్వయంసమృద్ధి సాధించేందుకు తెలంగాణ గనులు కీలక పాత్ర పోషించనున్నాయి.కాగా, ఏపీలోనూ అరుదైన ఖనిజాలను గుర్తించారు. కేంద్రం ఇటీవల ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు స్థానం దక్కింది. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో లాంథనం, ప్రాసోడైమియం,స్కాండియం, జిర్కోనియం, లిథియం, నియోబియం, నియోడైమియం, సిరియం ఉన్నట్లు గుర్తించారు. ఈ ఖనిజాలను ఎయిర్‌క్రాఫ్ట్, స్మార్ట్‌ఫోన్లు,., విండ్ టర్బైన్స్, కంప్యూటర్లు వంటి వాటిలో ఉపయోగిస్తారని తెలిసింది.

# ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం: టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు



**నిర్మల్, ఏప్రిల్ 13:** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు( సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు.సీఎం రేవంత్ వ్యాఖ్యలు బాధాకరం.తలసరి ఆదాయ ం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధా కరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు?



**నిజామాబాద్, ఏప్రిల్ 13:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్(కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇబ్బందులు ఉన్న విషయం పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసని అన్నారు. కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని స్పష్టం చేశారు. కేటీఆర్ రెండు విషయాలు స్పష్టంగా ఒప్పుకున్నారని.. దోపిడీ దౌర్జన్యం చేశామని అంగీకరించారని మహేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని.. స్వాగతిసా _మని తెలిపారు. అయితే పాదయాత్రలో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. సింగరేణిలో విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ అవినీతి చెరిపేస్తే చెదిరేది కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చినా తమకు ఇబ్బంది లేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. కవితకు తమకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు.

# పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద హైడ్రామా. మంగ్లీ అడ్వకేట్‌కు డ్రంకైన్ టెస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్13 :** హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంగ్లీ కేసుకు సంబంధించిన ఫిర్యాదు చేయడానికి వచ్చిన తన అడ్వకేట్‌తో పోలీసుల మధ్య జరిగిన ఘటన హైడ్రామాగా మారింది. మంగ్లీ కేసులో బాధితుల తరఫున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. అయితే బాధితులను వెంట తీసుకుని వస్తేనే ఫిర్యాదు స్వీకరిస్తామని ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేసినట్లు సమాచారం.మద్యం అనుమానంఈ సమయంలో అడ్వకేట్ సుబ్బారావు ప్రవర్తనపై ఇన్‌స్పెక్టర్ అనుమానం వ్యక్తం చేశారు. ఆయన మద్యం సేవించారా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు డ్రంకన్ టెస్ట్ చేయాలని నిర్ణయించారు. టెస్ట్ చేసిన తర్వాత మాత్రమే స్టేషన్‌లోకి అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత, వాగ్వాదం చోటుచేసుకుంది.డ్రంకన్ టెస్ట్ ఫలితం.చివరికి పోలీసులు అడ్వకేట్‌కు డ్రంకన్



టెస్ట్ నిర్వహించారు. ఆ టెస్ట్‌లో 27 పాయింట్లు నమోదైనట్లు సమాచారం. అడ్వకేట్ సుబ్బారావు కూడా తాను రాత్రి మద్యం సేవించినట్లు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కాసేపు గందరగోళం నెలకొంది. అక్కడికి వచ్చిన ఇతరులు కూడా ఈ పరిణామాలను గమనించారు.పోలీసుల వైఖరి..తమ విధి నిర్వహణలో భాగంగా నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని పోలీసులు స్పష్టం చేశారు. స్టేషన్‌లోకి వచ్చే వ్యక్తులు సక్రమంగా ఉండాలని భావించి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. మంగ్లీ కేసు నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది.హైదరాబాద్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ గాయని మంగ్లీ కేసులో () బాధితుల తరఫున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు ఈరోజు (సోమవారం) ఉదయం వచ్చారు. ఈ క్రమంలో ఆయనకు పోలీసులు డ్రంకెన్ టెస్ట్ చేశారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ క్లారిటీ ఇచ్చారు.డ్రంకెన్ టెస్టులో అడ్వకేట్ సుబ్బారావుకు 27 పాయింట్లు..ఏబీఎన్ ఆంధ్ర జ్యోతితో ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడారు. అడ్వకేట్ సుబ్బారావు మద్యం సేవించారనే అనుమానం తమకు వచ్చిందని.. అందులో భాగంగానే ఆయనకు డ్రంకెన్ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఈ టెస్టులో ఆయనకు 27 పాయింట్లు వచ్చాయని వెల్లడించారు. ఆయన మద్యం సేవించి పోలీస్ స్టేషన్‌కు రావడంతో.. చర్యలు తీసుకునే విషయంపై పరిశీలిస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాపర్టీ.. పోలీస్ స్టేషన్‌కి వచ్చేవారికి కొన్ని నిబంధనలు వర్తిస్తాయని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు.ఆధారాలు ఇవ్వలేదు..ప్రముఖ గాయని మంగ్లీ తనను బెదిరించారని అడ్వకేట్ సుబ్బారావు ఫిర్యాదు చేశారని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. అతను ఇచ్చిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. అందుకు తగిన ఆధారాలు ఇవ్వాలని ఆయనకు సమాచారం ఇచ్చామని.. ఇప్పటికీ అడ్వకేట్ ఆధారాలు ఇవ్వలేదని అన్నారు. మంగ్లీ కూడా అడ్వకేట్ సుబ్బారావు తనపట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారని అన్నారు. ఆమె ఫిర్యాదుపై న్యాయస్థానం నుంచి అనుమతి వచ్చాక ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ – పరీక్షల వేగం కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు



కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పునరుద్ధరణ పనుల వేగవంతంపై సర్కార్ దృష్టి సారించింది. వేల కోట్ల విలువైన సాగునీటి పథకాన్ని సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తోంది. అందుకు అనుగుణంగా బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. మేడిగడ్డను కనీసం పాక్షికంగానైనా వినియోగంలోకి తేవాలని మంత్రి సూచించారు.పర్యవేక్షణ కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల రంగ నిపుణుడు కర్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా అత్యున్నత స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. అవసరమైతే తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటానని రోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారిని నియమించాలని యంత్రాంగానికి మంత్రి నిర్దేశించారు. పునరావాస డిజైన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు : నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించాయని మంత్రి పేర్కొన్నారు. మూడు బ్యారేజీల మరమ్మతుల ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను అధికారులు కీలకం గా పరిగణించాలని దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులోనే అన్నా రం, సుందిళ్ల పనులు పూర్తవు తాయని సూచనప్రాయంగా వెల్లడిం చా రు. అదే సమయంలో మేడిగడ్డ కొంత భాగాన్నీ పూర్తి చేస్తామన్న నమ్మకం ఉందన్నారు. బ్యారేజీల పునరావాస డిజైన్లు ఇచ్చేందుకు ప్రభు త్వం ఆఫ్రి ఇండియాకు బాధ్యతలు అప్పగించిందన్న ఉత్తమ్ వారంలో డిజైన్ల ప్రక్రియను పూర్తి చేయాలని అధికార్లను ఆదేశి ంచారు.45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహణ : నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. డిజైన్ల ప్రక్రియకు సంబంధించి భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయ నాలు సమగ్రంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాలన్న మంత్రి ఉత్తమ్ వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలని నిర్దేశించారు. సీడబ్ల్యూ పీఆర్ఎస్ ఆధ్వర్యంలో పనులు : ఇటీవల కాళేశ్వరం మరమ్మతుల కోసం ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి, పనుల్లో వేగం పెంచాలని రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సీడబ్ల్యూపీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, సీబ్ల్యూపీఆర్?ఎస్?, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కి.మీ బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఇంజినీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. చర్చలపై ఉత్కంఠ

**హైదరాబాద్ , ఏప్రిల్13 ():** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె హెచ్చరికలతో ఉద్రిక్తత నెలకొంది. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఈ నెల 20వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేయడంతో పరిస్థితి కీలక దశకు చేరుకుంది.చర్చలకు కార్మిక సంఘాలు సిద్ధం..(సోమవారం) సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు చర్చలు జరపనున్నారు. ఈ సమావేశం ఫలితాలపై కార్మికుల భవిష్యత్ నిర్ణయం ఆధారపడి ఉంటుంది. చర్చల అనంతరం సమ్మె తేదీపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు జేఏసీ వర్గాలు తెలిపాయి. భారీగా హాజరుకావాలని పిలుపు.. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. తమ డిమాండ్లకు ప్రభుత్వం స్పందన ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమ్మె హెచ్చరిక..ప్రభుత్వం తమ సమస్యలపై తక్షణ స్పందన ఇవ్వకపోతే సమ్మె తప్పదని జేఏసీ స్పష్టం చేసింది. ఇప్పటికే మార్చి 13వ తేదీన యాజమాన్యానికి సమ్మె నోటీసు



అందజేసినట్లు వెల్లడించింది. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన రాలేదని కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.డిమాండ్లు.. అసంతృప్తి..ఆర్టీసీ కార్మికుల వేతనాలు, సర్వీస్ సమస్యలు, బెనిఫిట్స్ వంటి అంశాలపై దీర్ఘకాలంగా అసంతృప్తితో ఉన్నారు. సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ఆందోళన తీవ్రత పెరుగుతోంది.ప్రభుత్వంపై ఆరోపణలు. .సమ్మెకు వెళ్లాల్సి వస్తే దాని బాధ్యత ప్రభుత్వానిదేనని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే పరిస్థితి ఈ దశకు చేరిందని వారు పేర్కొన్నారు.రవాణా వ్యవస్థపై ప్రభావం.

# రేవంత్ రెడ్డి డిస్కో డాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం




**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి శివతాండవం చేసినా డిస్కో డాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం అని బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మూసీ నది బఫర్ జోన్ 50 మీటర్లు అన్నప్పుడు, 500 మీటర్ల దూరం ఉన్న వాళ్లకి నోటీసులు ఎందుకు ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఇది రియల్ ఎస్టేట్ దందా కాదా? అని నిలదీశారు. నిలువనీడ లేకుండా పేదల ఇండ్లు కూల్చేసి ఇష్టారాజ్యంగా కట్టడాలు చేపడుతామంటే కుదరన్నారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నువ్వు శివతాండవం చేసినా, డిస్కో డాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం

# మరోసారి వెనుకంజ – ఇంటర్ ఫలితాల్లో 62.50 శాతంతో 33 స్థానంలో ఆదిలాబాద్ జిల్లా

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే. అక్షర క్రమంలో ముందున్న ఆదిలాబాద్ జిల్లా ఇంటర్ ఫలితాల్లో మాత్రం రాష్ట్రంలోనే వెనుకంజలో ఉంది. ఫస్ట్ ఇయర్ 50.77 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 32 స్థానానికి, అదే ద్వితీయ సంవత్సరంలో 62.50 శాతం ఉత్తీర్ణతతో 33 స్థానానికి పడిపోయింది. ఇందులో ఒకేషనల్ కలిపి ఫస్ట్, సెకండ్ ఇయం విద్యార్థులు 17,059 మంది పరీక్షలు రాయగా 9,898 మంది విద్యార్థులు మాత్రమే మంచి మార్కులు సాధించారు.ముందుస్థానంలో బాలికలే ఉత్తీర్ణత : ఇక బాలురతో పోల్చుకుంటే బాలికలే ఎప్పటిలానే ఉత్తీర్ణతలో ముందు స్థానంలో ఉన్నారు. జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో బాలురు 3773 మంది పరీక్షలు రాసి 1,200 మంది పాస్ అవ్వగా, బాలికలు 3,928 మందిలో 2,519 మంది 64 శాతం ఉత్తీర్ణులై పైచేయి సాధించారు. సెకండ్ ఇయర్ బాలురు 3,647 మందికి 1,847 మంది పాసయితే బాలికలు 3,871 మంది పరీక్షలు రాసి 2,852 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 50.64 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా బాలికలు మాత్రం ఏకంగా 73.68 శాతం ఉత్తీర్ణత నమోదు చేసి ఔరా అనిపించారు.ఒకేషనల్ విభాగంలో ఫస్ట్ ఇయర్ 935 మందికి 620 మంది 66.31



శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో తొమ్మిదో స్థానం సాధించారు. సెకండ్ ఇయర్ 905కు 669 మంది 73.92 శాతం ఉత్తీర్ణతతో 17వ స్థానంతో సరిపెట్టుకోవడం కొంత రిలీఫ్‌ని ఇచ్చింది.సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులను ప్రణాళికాయుతంగా సన్నద్ధం చేయాలి. వచ్చే విద్యా సంవత్సరంలోనైనా మెరుగైన ఫలితాలు పొందేలా సంబంధిత అధికార యంత్రాంగం విశేష కృషి చేయాల్సిన అవసరం ఉంది.ఫెయిలైతే ఇంకో అవకాశం ఉంది, కానీ : రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు విడుదలైన తర్వాత చాలా మంది విద్యార్థులు మనస్తాపానికి చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. మార్కులు, ర్యాంకుల కన్నా జీవితం ఎంతో ముఖ్యమైనది. పరీక్షల్లో ఫెయిలైతే ఇంకోసారి రాసేందుకు అవకాశం ఉంది కానీ కుంగుబాటుకు గురైతే మాత్రం దాని వల్ల తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే విలువైన జీవితానికి ఇంకో సప్లిమెంటరీ ఉండదు. వీటికి ఫలితం ఎలా వచ్చినా ప్రయత్నం అనే ప్రయాణాన్ని కొనసాగిస్తే ముున్ముందు ఎన్నో మంచి మైలు రాళ్లు కనిపిస్తాయి. వాటిని చేరుకుంటే చక్కటి భవిష్యత్తు ఉంటుంది.మార్కులు కేవలం ఆ షీట్‌లో మాత్రమే ఉంటాయి. ఆ ఫలితాలు మీ శ్రమకు ఒక అంచనా మాత్రమే. మార్కులు తగ్గినా, ఫెయిలైనా ప్రతిభ లేనట్లు కాదు. మీ భవిష్యత్తును అది ఏ మాత్రమూ ప్రభావం చేయదు. ఆ ఫలితాలు మీ జీవితాన్ని నిర్ణయించదు. ఫలితాల కన్నా మీ ప్రయత్నమే మీకు అసలైన గుర్తింపు. జీవితం పరీక్ష కాదు. లైఫ్?లో పరీక్షలు ఒక చిన్న భాగం మాత్రమే. మీ మార్కుల చూసుకొని ఏ మాత్రం బాధపడకండి. స్నేహితులతో తల్లిదండ్రులతో మాట్లాడండి. మరో ప్రయత్నం చేయండి తప్పకుండా విజయం సాధిస్తారు.

# జగన్‌వి.. శవ రాజకీయాలు.. మంత్రి అచ్చెన్నాయుడు సెటైర్లు



**అమరావతి, ఏప్రిల్13 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు () సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. (సోమవారం) మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడి యాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు.ఆ నాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్ధాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శిం చారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# వైఎస్ వివేకా హత్యకేసులో ట్విస్ట్.. మరోసారి తెలంగాణ హైకోర్టులో సునీతారెడ్డి పిటిషన్

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో మరో ఆసక్తికర పరిణామం జరిగింది. వివేకా కుమార్తె సునీతారెడ్డి మరోసారి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వివేకా హత్యకేసులో సీబీఐ తదుపరి దర్యాప్తును కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కేసులో తదుప దర్యాప్తు అంశంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.. అనంతరం దర్యాప్తునకు సంబంధించిన అంశం సీబీఐ కోర్టుకు చేరింది. సీబీఐ కోర్టు సునీత రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేసింది. వివేకా హత్యకేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్, వైఎస్ భాస్కరరెడ్డి సోదరుడు ప్రకాష్ రెడ్డి మనవడు అర్జున్‌రెడ్డిల మధ్య కాల్ డేటాను విశ్లేషించాలని ఆదేశించింది. ఈ కేసులో వారి పాత్రపై దర్యాప్తు చేయాలని సీబీఐకి కోర్టు 2025 డిసెంబర్‌లో ఉత్తర్వులు జారీ చేసిన సంగతి



తెలిసిందే.కోర్టు ఉత్తర్వులతో సీబీఐ దర్యాప్తు చేసి కిరణ్ యాదవ్, అర్జున్‌రెడ్డి పాత్ర లేదని మార్చిలో అనుబంధ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే సీబీఐ కోర్టు ఇచ్చిన ఉత్తర్న?ల్ని సునీతారెడ్డి తెలంగాణ హైకో?టులో సవాల్ చేశారు.. మరోసారి పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్యకేసులో తాను కొన్ని సందేహాలను వ్యక్తం చేశానని.. అయితే సీబీఐ దర్యాప్తులో వాటికి సమాధానం లేదన్నారు. ఈ కేసులో కొన్ని అనుమానాస్పద అంశాలను విస్మరించార ని. అయితే కొన్ని కోణాల్లో విచారణ పూర్తిగా జరగలేదన్నారు.ఈ కేసులో పలువురి పాత్రపై తనకు సందేహాలు ఉన్నాయని.. అందుకే తదుపరి దర్యాప్తు కొనసాగించేలా సీబీఐని ఆదేశించాలని పిటిషన్‌లో సునీతారెడ్డి కోర్టును కోరారు. సీబీఐ కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల్ని రద్దు చేసి.. వివేకా హత్యకేసులో సందేహాలుగా ఉన్న కోణాలలో తదుపరి దర్యాప్తు కొనసాగించేలా సీబీఐని ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేయనుంది. సునీతారెడ్డి పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుదన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ తెలంగాణ హైకోర్టు మరోసారి సీబీఐ విచారణకు ఆదేశిస్తే వైఎస్ వివేకానందరెడ్డి కేసు మరో మలుపు తిరుగుతుంది అంటున్నారు..

# ఏపీలో కొత్తగా 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లు

ఆంధ్రప్రదేశ్ మీదుగా కేంద్రం మూడు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తోంది. విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మొదటి దశ పనులు ముగింపు దశకు చేరాయి. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నోడ్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. హైదరాబద్-బెంగళూరు కారిడార్ పరిధిలోని అనంతపురం, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ మూడు కారిడార్ల వెంట 20 ఇండస్ట్రియల్ కస్టర్లను ప్రభుత్వం అభివృద్ధం చేసింది. వీటితో పాటుగా మరో 30 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది.ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట 30 ఇండస్ట్రియల్ కస్లర్టలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 20 క్లస్టర్లకు ఈ 30 కలిపితే 50 క్లస్టర్లు అందుబాటులోకి వస్తాయని




చెబుతున్నారు. కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన ఈ 30 క్లస్టర్ల కోసం అధికారులు దాదాపు 1.31 లక్షల ఎకరాల భూమిని కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్లు.. శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్నం జిల్లాలో 4, కృష్ణాలో 1, గుంటూరు జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 5, చిత్తూరు జిల్లాలో 4, అనంతపురం జిల్లాలో 3, శ్రీసత్యసాయి జిల్లాలో 1, కడప జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 1, ప్రకాశం జిల్లాలో 2 ఉన్నాయి. ఈ ఇండస్ట్రియల్ క్లస్టర్లను పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాష్ట్రాలకు కనెక్ట్ చేసేలా ప్లాన్ చేస్తోంది.రాష్ట్రంలో ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట దాదాపు 74,583 ఎకరాల ముంపు భూముల్ని గుర్తించి వాటిలో 27వేల ఎకరాలను సేకరించారు. తీర ప్రాంతం వెంట దాదాపు 56,608 ఎకరాలు అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. ఇప్పటికే 36వేల434 ఎకరాలను సేకరించింది. ముంపు ప్రాంతాల్లో 15.. తీర ప్రాంతం వెంట మరో 15 క్లస్టర్లు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ భూముల్ని ఇండస్ట్రియల్ క్లస్టర్ల కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా మారిటైంకు సంబంధించిన పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుపై ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు.. కేంద్రం అవసరమైన నిధులు కేటాయించనుండగా.. కొంత వాటాను ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

# దళిత డ్రైవర్ హత్య కేసు.. కోర్టుకు ఎమ్మెల్సీ అనంతబాబు

**రాజమండ్రి, ఏప్రిల్ 13:** దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుకు సంబంధించి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు రాజమండ్రి జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గ ఏ2 నిందితురాలిగా ఉన్నారు. ఆమెను కేసు నుంచి తొలగించాలని కోరుతూ రాజమండ్రి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఈరోజు రాజమండ్రి జిల్లా కోర్టులో వాదనలు, ప్రతివాదనలు జరగనున్నాయి. బాధితుల తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు వాదనలు వినిపించనున్నారు. 2022లో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు సంచలనం సృష్టించింది. ఎమ్మెల్సీ అనంతబాబు ఏ1 నిందితుడిగా ఉండగా, ఆయన భార్య లక్ష్మీ దుర్గను ఏ2గా సిట్ తన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో చేర్చింది. హత్య తర్వాత ఆధారాలను ధ్వంసం చేయడం,



శవాన్ని డోర్ డెలివరీ చేయడంలో ఆమె పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమెపై నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ అయింది. లక్ష్మీ దుర్గ తనపై వచ్చిన ఆరోపణ లను ఖండిస్తూ కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు లక్ష్మీ దుర్గ సిట్ విచారణకు హాజరయ్యారు. తాజాగా.. ఈ కేసు నుంచి లక్ష్మీ దుర్గను తొలగించాలంటూ రాజమండ్రి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై వాదనలు జరగనున్నాయి. కోర్టు తీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది

# విజయవాడ కలెక్టరేట్‌లో హైడ్రామా

**విజయవాడ, ఏప్రిల్13 :**


విజయవాడ కలెక్టరేట్‌లో భూసేకరణ విభా గంలో జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పరిహారం కోసం వచ్చిన ఓ వృద్ధురాలు ఆగ్రహంతో ఉద్యోగులపై కారం చల్లిన సంఘటన చర్చనీయాంశమైంది. విజయవాడ కలెక్టరేట్‌లో భూసేకరణ విభాగానికి చెందిన కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన వెలగపూడి లక్ష్మీ తులసి అనే వృద్ధురా లు తన భూమి పరిహారం కోసం కార్యాల యానికి వచ్చారు. అయితే అధికారులు సరైన స్పందన ఇవ్వలేదని భావించిన ఆమె ఒక్కసా రిగా ఆగ్రహానికి లోనై అక్కడి ఉద్యోగులపై కారం చల్లినట్లు సమాచారం. దీంతో ఉద్యోగు లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. బాధితురాలు లక్ష్మీ తులసి తెలిపిన వివరాల ప్రకారం.. 2003లో రహదారి విస్తరణ కోసం తన భూమిని తీసుకున్నారు. ఇప్పటివరకు పరిహారం అందలేదని ఆరోపించారు. సుమారు




2 సెంట్ల 20 గజాల భూమి రోడ్డు విస్తరణలో పోయిందని తెలిపారు. దానికి రూ.24 లక్షలు పరిహారం రావాల్సి ఉందని చెప్పారు.భూసేకరణ విభాగం అధికారులు బాధితురాలిని పిలిపించి మాట్లాడారు. రికార్డులను పరిశీలించిన అనంతరం, ఈ భూమి పరిహారం వ్యవహారం జాతీయ రహదారుల సంస్థకు సంబంధించినదని తెలిపారు. అందువల్ల తమ పరిధిలోకి ఈ కేసు రాదని, సంబంధిత జాతీయ రహదారుల సంస్థ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# డీ-రెగ్యులేషన్ ఫేజ్-3పై ముందస్తు చర్చలు..


**అమరావతి, ఏప్రిల్13 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం) సచివాలయంలో స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చి ంచారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్ -2 విధానాలపై సీఎం సమీక్షించారు. పరిశ్ర మల ఏర్పాటులో వేగం, అనుమతుల్లో సులబ తరం, అనవసరపు పర్మిషన్ల నియంత్రణపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలను సీఎం ముందు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ ఉంచారు. స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. 800కు పైగా ఉన్న నిబంధనలను 100లోపునకు తీసుకురావాలని సీఎస్ సహా



వివిధ శాఖల ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.పర్మిషన్లు, లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలి..పర్మిషన్లు, లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అటవీ చట్టాలను వీలైనంత మేరకు సరళీకరిం చాలని కేంద్ర బృందానికి సూచించారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనలు పెట్టాలని ఆదేశించారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని దిశానిర్దేశం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని సూచించారు. మే నెలాఖరులోగా డీరెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని.. ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు.దరఖాస్తు ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలి.దరఖాస్తు నుంచి అనుమతుల వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. డీ-రెగ్యులేషన్ ఫేజ్-3ను చేపడుతున్నారా అని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్‌ను అడిగారు. జూన్ నుంచి ఫేజ్-3పై పని చేస్తామని సందీప్ పౌండ్రిక్ చెప్పారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని స్టీల్ సెక్రటరీకి సీఎం సూచించారు. డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థలను తాము వినియోగిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రామతీర్థం ఘటనలో కీలక పరిణామం - ధ్వంసమైన పురాతన విగ్రహాలు గోదావరిలో నిమజ్జనం

**విజయనగరం జిల్లా:** ఉత్తరాంధ్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రామతీర్థంలో ధ్వంసమైన పురాతన రాముడి విగ్రహంతో పాటు సీతాదేవి, లక్ష్మణుడి విగ్రహాలను నిమజ్జన (జలాధివాసం) చేయనున్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం రామతీర్థంలోని నీలాచల పర్వతం (బోడి కొండ)పై వెలిసిన కోదండ రామస్వామి ఆలయంలో ఆరేళ్ల కిందట దుండగుల దాడిలో ఈ పురాతన విగ్రహాలు ధ్వంసమైన విషయం తెలిసిందే. ధ్వంసమైన రాముడి విగ్రహంతో పాటు సీతాదేవి, లక్ష్మణుడి విగ్రహాలను వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం నేడు (సోమవారం) సాయంత్రం 4.48 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కోటిపల్లిలోని గోదావరి తీరంలో నిమజ్జనం చేయనున్నారు. రామతీర్థంలోని ఆలయంలో రాముడి విగ్రహాన్ని వైఎస్సార్సీపీ హయాంలో 2020 డిసెంబరు 28న అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. దీనిపై కేసులు నమోదై, న్యాయస్థానంలో విచారణ కొనసాగుతోంది. అనంతరం టీటీడీ ఎస్వీ శిల్ప ఉత్పత్తి కేంద్రంలో తయారు చేయించిన నూతన విగ్రహాలను రామతీర్థంలో



పునఃప్రతిష్ఠించారు. ఆగమశాస్త్రం ప్రకారం ధ్వంసమైన విగ్రహాలు ఏ ఆలయంలోనూ ఉంచకూడదు. అయితే, కేసు విచారణలో భాగంగా రాముడి ప్రతిమ శిరస్సు భాగం న్యాయస్థానానికి పోలీసులు సమర్పించారు. రెండు భాగాలు ఉంటేనే నిమజ్జనం చేయడం కుదురుతుంది.రామతీర్థం ఘటనలో కీలక పరిణామం -ధ్వంస మైన విగ్రహాల నిమజ్జనానికి వారం కిందట అనుమతిచ్చింది. దీంతో నిమజ్జనాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశించారు. ప్రత్యేకంగా వాహనంలో ఊరేగింపుగా : ఈ నేపథ్యంలో విగ్రహాలను రామతీర్థం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహన ంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. రామ తీర్థం నుంచి విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయం, తర్వాత సింహా చలం, అనకాపల్లి నూకాంబిక, అన్నవ రం వీరవెంకట సత్యనారాయణ, పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి, ద్రాక్షారామ ఛాయా సోమేశ్వరస్వామి ఆలయాల మీదుగా వీటిని తీసుకెళ్లి, మధ్యాహ్నం 3.45 గంటలకు చేరుకుంటారు. సాయంకాలం 4.48 గంటలకు విగ్రహాలను గోదావరిలో నిమజ్జనం చేస్తారు.రామతీర్థంలో నీలాచలం కొండపై దుండగుల ధ్వంసం చేసిన శ్రీ కోదండ రామస్వామి వారి శిలా విగ్రహం శిరస్సు, ఇతర విగ్రహాల తరలింపు, వీడ్కోల కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. విగ్రహాలను దర్శించుకుని పూజాది కార్యక్రమాలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటూ నెల్లిమర్ల, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు లోకం నాగమధవి, ఈశ్వరరావు, పలువురు కూటమి నేతలు, పెద్దఎత్తున స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.200 ఆలయాల్లో విధ్వంసం : ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ, భారత దేశంలో కుల, మతాలకు అతీతంగా ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలుంటాయన్నారు. అన్ని మతాల వారు, ఒకరినొకరు గౌరవించుకుం టారని తెలిపారు. అలాటింది వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో 200 ఆలయాల్లో విధ్వంసం జరిగిందన్నారు. రామతీర్థంలోని శ్రీరాముడి శిరచ్ఛేదన ఘటన దేశ వ్యాప్తంగా భారతీయులను కలచివేసిందన్నారుఅలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి కొండపల్లి తెలిపారు. అదేవిధంగా, ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణకూ చర్యలు చేపట్టామ న్నారు. ఈ కార్యక్రమాలతో పాటు, వైఎస్సార్సీపీ హయాంలో ధ్వంసం అయిన విగ్రహాలు, ఇతరత్రా వాటిని శాస్త్రోక్తంగా నిమజ్జనం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు రామతీర్థంలోని సీతారాముల విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

# ముగిసిన దుర్గగుడి పాలకమండలి సమావేశం.. 37 అంశాలపై చర్చ

**విజయవాడ, ఏప్రిల్ 13:** దుర్గగుడి పాలక మండలి సమావేశం ముగిసింది. ఈ సమా వేశంలో 37 అంశాలపై ప్రధానంగా చర్చ జరిగి ంది. అనంతరం దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. భక్తుల కు కల్పించాల్సిన మెరుగైన సౌకర్యాలపై ప్రధా నంగా చర్చించామని తెలిపారు. ఆలయంతో పాటు క్యూలైన్లలోనూ భక్తుల కోసం టీవీలు పెట్టి అమ్మవారి పూజా కార్యక్రమాలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయిం చామన్నారు. టీవీలు ఇచ్చేందుకు దాతలు ముందుకొచ్చారని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్యరీత్యా ఓ హాస్పిటల్‌తో ఎంవోయూ చేసుకోబోతున్నామని చెప్పారు. కనకదుర్గా నగర్‌లో మరుగుదొడ్లు గంజాయి బ్యాచ్ వాడుతున్నారని తెలిసిందని.. ఇకపై అలా జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోబోతున్నా మని తెలిపారు. అమ్మవారికి 234 ఎకరాలు ఉన్నాయని. కొన్ని చోట్ల కౌలు జరగడం లేదని.. మరికొన్ని చోట్ల అన్యాక్రాంతమైనట్లు గుర్తించామన్నారు. వాటిపైన ఏం చేయాలనే అంశంపై చర్చించామని దుర్గగుడి చైర్మన్ రాధా కృష్ణ పేర్కొన్నారు.అన్నివిధాలుగా దుర్గగుడి అభివృద్ధి: ఈవోఇంద్రకీలాద్రిపై భక్తులకు



క్యూలైన్లలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించామని ఈవో శీనానాయక్ తెలిపారు. దుర్గగుడి అన్నివిధాలా అభివృద్ధి చెందాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని నిర్ణయించినట్లు చెప్పారు. భూములను కౌలుకు ఇవ్వాలని నిర్ణయించామ న్నారు. జూన్ నాటికి లడ్డూపోటు, అన్నదానం ప్రారంభిస్తామన్నారు. మాస్టర్ ప్లాన్‌కు అను గుణంగానే ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు జరుగుతున్నాయని శీనానాయక్ వెల్లడించారు.

# బంగాల్ ఎన్నికల ఫలితాన్ని డిసైడ్ చేసే స్థానాలివే! మరి హాట్ సీట్లలో గెలుపెవరిదో

**బంగాల్:** బంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నప్పటికీ, ఎన్నికల ఫలితాన్ని 65 నుంచి 70 సీట్లే డిసైడ్ చేయనున్నాయి. 2021 ఎన్నికల్లో అతి స్వల్ప ఆధిక్యాలు వచ్చిన స్థానాలు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భారీగా ఓటర్ల పేర్ల తొలగింపు జరిగిన సీట్లు అత్యంత కీలకంగా మారనున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు అనేది 11 జిల్లాల్లోని ఈ 70 స్థానాలే నిర్ణయించనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ పోటీచేసే భవానీపుర్, బీజేపీ కీలక నేత సువేందు అధికారి పోటీచేసే నందిగ్రామ్ కూడా ఈ సీట్ల జాబితాలో ఉన్నాయి. 2021 పోల్స్‌లో ఈ 70 సీట్లలో అభ్యర్థులు 1,000 నుంచి 8,000 ఓట్ల స్వల్ప తేడాతో అతి కష్టం మీద గెలిచారు. చివరకు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఈ అసెంబ్లీ సీట్లలో ఓట్ల ఆధిక్యం సగటున 8,000 నుంచి 15,000 ఓట్లకే పరిమితమైంది. తాజాగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈ స్థానాల్లో గత ఎన్నికల మెజారిటీ ఓట్లను మించిన రేంజులో ఓటర్ల పేర్లు డిలీట్ అయ్యాయి. ఈ నేపథ్యంలో కీలకమైన 65 నుంచి 70 సీట్లలో ఎలాంటి ఫలితాలు వస్తాయి? అత్యధికంగా ఓటర్ల పేర్లు గల్లంతైన స్థానాలేవి? ఈ పరిణామాలు టీఎంసీ, బీజేపీలలో ఎవరికి కలిసొస్తాయి? ఈ కథనంలో తెలుసుకుందాం.




ఆ సీట్లలో బీజేపీ ఐం టీఎంసీ 2021 బంగాల్ ఎన్నికల్లో టీఎంసీ 213 అసెంబ్లీ సీట్లు సాధించి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. బీజేపీ 77 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో టీఎంసీ అంతకంటే ఎక్కువ సీట్లను సాధిస్తుందని సీఎం మమతా బెనర్జీ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి బీజేపీ 170కిపైగా సీట్లను సాధిస్తుందని పార్టీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమాగా చెబుతున్నారు. 2021 ఎన్నికల్లో స్వల్ప తేడాతో అభ్యర్థులు గెల్చిన సీట్లు, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపు భారీగా జరిగిన సీట్లపై ఈ రెండు పార్టీలు ప్రత్యేక ఫోకస్ పెడుతున్నాయి. సర్వశక్తులతో ఆయాచోట్ల హోరాహోరీగా తలపడుతున్నాయి. ఉత్తర 24 పరగణాలలోని మతువా ప్రాంతం, మైనారిటీలు అధికంగా ఉన్న ముర్షిదాబాద్, మాల్దా వంటి ప్రాంతాల్లోని అసెంబ్లీ సీట్లలో రసవత్తర పోరు జరుగుతోంది. 27.16 లక్షల ఓటర్ల పేర్ల తొలగింపుఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఏప్రిల్ 7 వరకు బంగాల్ రాష్ట్రవ్యాప్తంగా 90.83 లక్షలకుపైగా ఓటర్ల పేర్లను తొలగించారు. ఇది 2025 అక్టోబర్‌లో ఎన్నికల సంఘం గుర్తించిన ఓటర్లలో దాదాపు 11.85 శాతానికి సమానం. వీటిలో దాదాపు 27.16 లక్షల ఓటర్ల పేర్ల తొలగింపులు కేవలం అడ్ జుడికేషన్ (న్యాయ పరిశీలన) కేటగిరీ నుంచే వచ్చాయి. అనుమానాస్పదంగా ఉన్న, సరైన పత్రాలు లేని దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లను అడ్ జుడికేషన్ అనే ప్రత్యేక కేటగిరీ కింద ఉంచారు. న్యాయ అధికారులు ఈ 60 లక్షల మంది దరఖాస్తులను, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. న్యాయ పరిశీలన పూర్తయిన తర్వాత, సుమారు 32.68 లక్షల మందిని అర్హులైన ఓటర్లుగా గుర్తించి ఓటర్ల జాబితాలో కొనసాగించారు. కానీ, మిగిలిన 27.16 లక్షల మంది ఓటర్ల పత్రాలు చెల్లుబాటు కాకపోవడంతో లేదా అనర్హులుగా తేలడంతో వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు.ఎస్ఐఆర్‌తో ప్రభావితమైన 70 సీట్లుఓటర్ల పేర్ల తొలగింపుల్లో ఎక్కువ భాగం బంగాల్‌లోని 11 జిల్లాల్లో ఉన్న 70 అసెంబ్లీ స్థానాల పరిధిలో జరిగినట్లు తెలుస్తోంది. వీటిలో 25 స్థానాలు కోల్‌కతా మహానగరం, దాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర 24 పరగణాలు, హావ్?డా, హుగ్లీ జిల్లాల పరిధిలోనే ఉండటం గమనార్హం. మిగిలిన అసెంబ్లీ స్థానాలు ముర్షిదాబాద్, మాల్దా, బంకురా, పురూలియా జిల్లాలతో పాటు రెండు బర్ధమాన్ జిల్లాలు, రెండు మేదినీపుర్ జిల్లాల పరిధిలో ఉన్నాయి. ఒక్క ఉత్తర 24 పరగణాల జిల్లాలోనే 13 సీట్లు, ముర్షిదాబాద్ జిల్లాలో 10 సీట్లు, బంకురా, పురూలియా జిల్లాల్లో 9 సీట్లు, హావ్?ఢా, హుగ్లీ జిల్లాల్లో 8 సీట్లు, రెండు మేదినీపుర్, రెండు బర్ధమాన్ జిల్లాల్లో మరో 8 సీట్లు ఉన్నాయి.

## బిహార్ నూతన సీఎంగా సామ్రాట్ చౌదరి.



**బిహార్** :నూతన సీఎంగా బీజేపీ నేత సామ్రాట్ చౌదరి ఎన్నికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజ్యసభకు ఎంపికైన నితీష్ కుమార్ తన సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నారు. ఆయన తర్వాత ఎన్‌డీయే కూటమి నుంచి బీజేపీ నేత సీఎంగా ఎన్నికవుతారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. నితీష్ తర్వాత బీజేపీ సీనియర్ నేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి సీఎంగా ఎన్నికవుతారు.
నితీష్ కుమార్ మంగళవారం, ఏప్రిల్ 14న ఉదయం 11 గంటలకు క్యాబినెట్ మీటింగ్ నిర్వహించబోతున్నారు. పాట్నాలో జరిగే ఈ సమావేశం అనంతరం ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేస్తారు. అనంతరం ఎన్‌డీయే లెజిస్లేటర్ల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ఎన్‌డీయే నూతన లెజిస్లేచర్ పార్టీ నేతను ఎన్నుకుంటారు. ఆ నేత బిహార్ సీఎంగా ఎన్నికవుతారు. అయితే, సీఎం పదవికోసం అందరిలోకి ఎక్కువగా వినిపిస్తున్న పేరు సామ్రాట్ చౌదరి. ఆయన బీజేపీలో సీనియర్ నేత. ప్రస్తుత బిహార్ డీసీఎం. 2023లో బిహార్ బీజేపీ అధ్యక్షుడయ్యారు. ఆ తర్వాత కొంతకాలానికి డిప్యూటీ సీఎం అయ్యారు. ఓబీసీలోని కొయేరి సామాజికవర్గానికి చెందిన సామ్రాట్ చౌదరినే బీజేపీ అధిష్టానం సీఎంగా ఎంపిక చేసిందని తెలుస్తోంది. ఇంతకాలం ఎన్‌డీయే కూటమిలో కీలకంగా ఉన్న జేడీయూ అధినేత నితీష్ కుమార్ సీఎంగా కొనసాగారు. ఆయన రాజ్యసభకు వెళ్తుండటంతో ఇప్పుడు రాష్ట్రానికి బీజేపీ తరఫున సీఎం పదవి చేపడుతారు.
మంగళవారం బీజేఎల్పీ సమావేశం కూడా జరగనుంది. ఈ సమావేశంలో సామ్రాట్ చౌదరి ఎంపికను ప్రకటించే అవకాశం ఉంది. ఈ ప్రక్రియకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పరిశీలకుడిగా వ్యవహరిస్తున్నారు. పార్టీ నుంచి సామ్రాట్ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయనదే. ఏప్రిల్ 14న నితీష్ గవర్నర్‌కు రాజీనామా సమర్పిస్తే.. 15న సామ్రాట్ చౌదరి సీఎం పదవి చేపడతారు. ఈ కార్యక్రమం చాలా ఘనంగా జరగనుంది. దీనికి ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా హాజరవుతారు.

## సిమెంట్ మిక్సర్ వెహికల్‌ను ఢీకొన్న ఈకో వ్యాన్.. 11 మంది మృతి

**మహారాష్ట్ర** : మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న ఒక సిమెంట్ మిక్సర్ వాహనాన్ని ప్రయాణికులతో వెళ్తున్న ఈకో వ్యాన్ ఢీకొన్న ఘటనలో 11 మంది మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన థానే జిల్లా, కల్యాణ్-ముర్బాద్ నేషనల్ హైవే 61పై, గోవిలి గ్రామ సమీపంలోని రైతా బ్రిడ్జి వద్ద సోమవారం ఉద యం జరిగింది. 10.45 గంటల సమయంలో ఈకో వ్యాన్ కొంతమంది ప్రయాణికులతో కల్యాణ్ నుంచి ముర్బాద్ వెళ్తోంది.ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న సిమెంట్ మిక్సర్ వాహనాన్ని వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. మిగతా ఆరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇంకా పలువురు గాయపడ్డారు. ఘటన సమచారం అందుకున్న స్థానికులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుల్ని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు.



మృతుల్లో ముగ్గురు మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారు. వీరిలో ఇద్దరు కాలేజీ విద్యార్థులు కూడా ఉన్నారు. ఘటన జరిగిన ప్రదేశంలో దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి.రెండు వాహనాలు ఒకదానిలోకి ఒకటి చొచ్చుకుపో యాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు గుజరాత్‌లో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించారు. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యాత్రికులపైకి ఓ ట్రక్కు అదుపుతప్పి దూసుకెళ్లింది. ఈ ఘటన లో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు.

# మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు రాజకీయ లబ్ధి కోసమే మోదీ సర్కార్ అలా చేస్తోంది

**కర్ణాటక:** మహిళా రిజర్వేషన్ల చట్టం గురించి చర్చి ంచేందుకు ఏప్రిల్ 15న తమ పార్టీ ఒక అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తుందని కాంగ్రెస్ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఈ బిల్లుపై సంబంధిత వర్గాలన్నింటితోనూ సమగ్ర సంప్ర దింపులు జరపడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల చట్టా నికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. అయితే జాతీయ స్థాయిలో దీని ప్రభావం విస్తృతంగా ఉన్నందున, మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుపై విస్తృత చర్చలు జరగాల్సిన అవసరం ఉందని అభిప్రా యపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని వెల్లడించారు. కర్ణాటక లోని బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు."మహిళా రిజర్వేషన్ల చట్టంపై చర్చించేందుకు కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ పార్టీ పాల్గొంటుంది. తగు సూచనలను అందిస్తుంది. కానీ కేంద్రం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా లేదు. అందుకే మేము ఏప్రిల్ 15న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహి స్తున్నాం. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తూనే ఉంది. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. అంతేకాకుండా నారీ శక్తి వందన్ అధినియంకు మేం వ్యతిరేకం కాదు. పార్లమెంట్‌లో ఇది ఏకగ్రీవంగా ఆమో దించిన చట్టం. మోదీ సర్కార్ కేవలం ఈ చట్టం ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తో ంది. మేము ఇప్పటికే పంచాయతీలు, జిల్లా




పరిషత్తులు, కార్పొరేషన్లలో ఈ చట్టాన్ని దీనిని అమలు చేశాము. కాబట్టి మాకు ఎవరూ నీతు లు చెప్పాల్సిన అవసరం లేదు. దేశానికి సంబ ంధించిన ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు, దానికి విస్తృతమైన పర్యవసానాలు ఉంటాయి.'--మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడుమోదీ సర్కార్‌పై సోనియా రిజర్వేషన్ల చట్టం కంటే నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యమైన అంశమన్నా రు. నియోజకవర్గాల పునర్విభజన అత్యంత ప్రమాదకరమైనదిగా అభివర్ణించారు. 'తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని చూస్తోంది. బలవంతంగా ఆమోదింపజేయాలన ుకుంటున్న బిల్లులకు మద్దతు ఇవ్వాలని ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ తొందరపా టుకు ఒక కారణం ఉంది. రాజకీయ లబ్ధి పొందడం కోసం, ప్రతిపక్షాన్ని ఆత్మరక్షణలో పడేయడం కోసమే మోదీ ఇలా చేస్తున్నారు. ప్రధాని మోదీ ఎప్పటిలాగే నిజాన్ని దాచిపెడు తున్నారు. మహిళా రిజర్వేషన్ చట్టం సవరణలపై చర్చించడానికి బంగాల్ చివరి దశ ఎన్నికలు (ఏప్రిల్ 29) ముగిసిన తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ విపక్ష నేతలు ప్రభుత్వానికి ఏకంగా మూడుసార్లు లేఖలు రాశారు. కానీ మోదీ సర్కార్ విపక్షాల అభ్యర్థనను తిరస్కరించింది. అందుకు బదులుగా ప్రధానమంత్రి సంపాదకీయాలు రాయడం, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తులు చేయడం, ఇతర సమావేశాలు నిర్వహించడం వంటివి చేస్తున్నారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో తన మాటే నెగ్గాలి అన్నట్లు మోదీ వ్యహరిస్తున్నారు. నారీ శక్తి వందన అధినియం సవరణ బిల్లును పార్లమెంట్ స్పెషల్ సెషన్‌లో కాకుండా పార్లమెంట్ వర్షాకాల సమావేశంలోనే తీసుకురావాలని కోరుతున్నాను." అని సోనియా గాంధీ పేర్కొన్నారు.

## టీఎంసీలో చేరిన నేతాజీ మునిమనుమడు

**న్యూఢిల్లీ:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మునిమనుమడు చంద్ర కుమార్ బోస్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చేరారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన టీఎంసీలో చేరడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయన 2023లో సైద్ధాంతిక వైరుధ్యాల కారణంగా బీజేపీ నుంచి వైదొలిగారు.బీజేపీ విభజన రాజకీయాల వల్లే..టీఎంసీలో చేరిన అనంతరం చంద్ర కుమార్ బోస్ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శాలను బీజేపీ నీరుగార్చిందని విమర్శించారు. ఎంతో జాగ్రత్తగా పరిశీలించి, నిశితంగా విశ్లేషించిన తరువాతే తాను టీఎంసీలో చేరాలనే నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. 'మళ్లీ తప్పు చేయదలచుకోలేదు. రాజకీయ పార్టీలను ఎంతో జాగ్రత్తగా పరిశీలించి ఒక అవగాహనకు వచ్చాను. సమ్మిళిత, సెక్యులర్ రాజకీయాలకు టీఎంసీ కట్టుబడి ఉంది. నా ఐడియాలజీ కూడా అదే' అని ఆయన వివరించారు.చంద్ర కుమార్ బోస్ 2016లో బీజేపీలో చేరారు. శరత్ చంద్ర బోస్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అనుసరించిన



సెక్యులర్ విలువలకు బీజేపీ కట్టుబడి ఉంటుందనే నమ్మకంతోనే ఆ పార్టీలో తాను చేరానని, అయితే రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాలకు భిన్నంగా బీజేపీ విధానాలు ఉన్నట్టు తాను గ్రహించానని చెప్పారు. రాజ్యంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ రాజ్యాంగ సూత్రాలు, విధానాలను దూరంగా పెట్టి విభజన ధోరణిలో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. 2016, 2019 ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్టుపై చంద్రకుమార్ బోస్ పోటీ చేశారు. అయితే రెండుసార్లూ ఆయన ఓటమి పాలయ్యారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ ప్రధాన స్ఫూర్తిని బీజేపీ విస్మరించిందని బోస్ ఆరోపిస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్స్ అమలుపై పిల్- కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు

ఎన్నికల నిర్వహణ విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దొంగ ఓట్లను అరికట్టేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఫింగర్ ప్రింట్, ఐరిస్ బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థను అమలు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణను చేపట్టేందుకు సోమవారం సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మేరకు కేంద్రం, ఎన్నిక సంఘానికి నోటీసులు జారీ చేసింది.జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఆ అంశంపై విచారణ చేపట్టింది. అయితే ప్రస్తుత జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఈ విధానం అమలు చేయలేమని స్పష్టం చేసింది. తదుపరి పార్లమెంట్ లేదా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ విధానాన్ని అమలు చేయాలా అనే అంశాన్ని పరిశీలించాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ విధానం అమలు



చేయాలంటే నిబంధనల్లో మార్పులు అవసరమవుతాయని, అలాగే ప్రభుత్వ ఖజానాపై భారీ ఆర్థిక భారం పడుతుందని తెలిపింది. ఈ అంశంపై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, ఈసీతో పాటు పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నిష్పాక్షిక ఎన్నికల కోసం బయోమెట్రిక్ఈ పిటిషన్‌ను న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేశారు. ఓటింగ్ ప్రక్రియలో అవినీతి, అనుచిత ప్రభావం, నకిలీ, డూప్లికే టు ఓట్లు వంటి సమస్యలు ఇంకా కొనసా గుతున్నాయని పిటిషన్?లో పేర్కొన్నారు. ఇవి ఎన్నికల స్వచ్ఛత, విశ్వసనీయతను దెబ్బతీ స్తున్నాయని చెప్పారు. ఆర్టికల్ 324 కింద ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి అధికారాలు ఈసీకి ఉన్నాయని తెలిపారు. ఈ అధికారం ఈసీకి ఉందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ ఉంటే నిజమైన ఓటర్లు మాత్రమే ఓటు వేయగలరని చెప్పారు.దీంతో ఒక పౌరుడు-- ఒక ఓటు అనే సూత్రం కచ్చితంగా అమలు అవుతుందని వాదించారు. ఈ విధానాన్ని ముఖ్యంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయాలని ఈసీఐని ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరారు.ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఓటర్ ఐడీ కార్డులు, మాన్యువల్ వెరిఫికేషన్ విధానాల్లో పాత ఫోటోలు, డేటా పొరపాట్లు, రియల్ టైమ్ ధ్రువీకరణ లేకపోవడం వంటి లోపాలు ఉన్నాయని పిటిషన్‌లో అశ్విని కుమార్ పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 23(4) కింద ఆధార్ ఆధారిత గుర్తింపును ఇప్పటికే చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువుగా గుర్తించారని తెలిపారు. అదే తరహాలో పోలింగ్ కేంద్రాలలో బయోమెట్రిక్ ధృవీకరణను అమలు చేయవచ్చని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వేలిముద్ర, ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్?ను అమలు చేయాలని కోరుతూ, 2026 మార్చి 28వ తేదీన సీఈసీ, ఎన్నికల కమిషనర్లకు ఒక వినతి పత్రం సమర్పించినట్లు పిటిషనర్ పేర్కొన్నారు. అయితే దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈ పిల్?ను దాఖలు చేశారు.'బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ అమలు చట్టబద్ధమే'

## హార్ముజ్ జలసంధిలో చిక్కుకున్న భారత నౌకలు



**ఇరాన్** :హార్ముజ్ జలసంధి అంశం ఇప్పుడు ప్రపంచాన్ని కలవరపెడుతోంది. ఒకపక్క ఈ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఇక్కడ చిక్కుకుపోయిన నౌకల విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఇండియాకు సంబంధించి ఇటీవల కొన్ని వచ్చాయి. అయినప్పటికీ, ఇంకా 15 ఇండియన్ నౌకలు ఈ జలసంధిలోనే చిక్కుకుపోయాయి. హార్ముజ్ జలసంధి పశ్చిమ దిశలోని చెక్ పాయింట్ వద్ద 15 భారత నౌకలు నిలిచిపోయాయి. ఇరాన్‌తో చర్చలు విఫలమవ్వడంతో హార్ముజ్‌ను అమెరికా దిగ్బంధించే పనిలో ఉంది.మొత్తం జలసంధిని తన వాణిజ్య, యుద్ధ నౌకలతో దిగ్బంధించాలని అమెరికా భావిస్తోంది. సోమవారం నుంచి తమ చర్యలు ప్రారంభమవుతాయని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. గల్ఫ్ దేశాల చుట్టూ ఉన్న ఇరాన్ పోర్టులన్నింటినీ దిగ్బంధిస్తామని తెలిపింది.

# కష్టకాలంలో భారత్ మాకు అండగా నిలిచింది

**అమెరికా-ఇజ్రాయెల్** : యుద్ధ సమయంలో భారత ప్రభుత్వం, ఇక్కడి ప్రజలు తమకు మద్దతుగా నిలిచారని ఇరాన్ పేర్కొంది. భారత్ చూపిన ఆదరణపై హర్షం వ్యక్తం చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించి 40 రోజులు పూర్తయిన సందర్భంగా దిల్లీలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఇరాన్ సుప్రీం లీడర్ అధికారిక ప్రతినిధి అబ్దుల్ మజిద్ హకీమ్ ఇలాహి కీలక కామెంట్స్ చేసారు. యుద్ధం సమయంలో భారత్ చూపిన సానుభూతికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయం వైపు నిలబడే విషయంలో భారతీయులు ఎప్పుడూ ముందుంటారని మజిద్ హకీమ్ ఇలాహి కొనియాడారు. అయతుల్లా అలీ ఖమేనీని ఇలాహి 'అమరవీరుడు'గా




అభివర్ణించారు. ఖమేనీ తన జీవితాన్ని అణ గారిన వర్గాల కోసం అంకితం చేశారన్నారు."భారత్ మాకు మద్దతుగా నిలించింది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అయతుల్లా మరణానికి నేటితో 40 రోజులు పూర్తయిన సందర్భంగా జరిగిన ఈ సభలో ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరికీ మేము కృతజ్ఞులు'- అబ్దుల్ మజిద్ హకీమ్హార్ముజ్ జలసంధిపై కూడా అబ్దుల్ మజిద్ హకీమ్ ఇలాహి మాట్లాడారు. ఈ జలసంధి ఏ ఒక్క దేశానికో పరిమితం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది ప్రపంచ దేశాలన్నింటికీ చెందుతుందన్నారు. అలాగే, హార్ముజ్ జలసంధిని దగ్బంధించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను ఆయన తోసిపుచ్చారు.ఫిబ్రవరి 28న అమెరికా- ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణించారు. దశాబ్దాలుగా ఇరాన్ రాజకీయాలను శాసిస్తున్న నేతను కోల్పోవడం ఆ దేశానికి తీరని లోటుగా మారింది. ఆయన మరణం తర్వాత పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111